మాది ప్రజా ప్రభుత్వం

- వ్యవసాయానికి పెద్దపీట
- డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

5




రామాయంపేటలో మాట్లాడుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
16
సోమవారం 28 ఆగస్టు 2017



పెట్రోల్, డీజిల్ ధరలు భగ్గుమంటున్నాయి. నెలరోజుల్లోనే లీటర్ పెట్రోల్ ధర రూ. 4.62 పైసలు, డీజిల్ ధర రూ. 2.11 పైసలు పెరిగాయి. సామాన్యులపై మోయలేని భారం పడుతోంది. రోజు వారీ ధరల మార్పు విధానంతో తెలియకుండానే వినియోగదారుల జేబులు ఖాళీ అవుతున్నాయి. ధరల్లో పెరుగుదల, తగ్గుదలపై కేంద్ర ప్రభుత్వం గతంలో పదిహేను రోజులకోసారి నిర్ణయం తీసుకునేది. అయితే జూన్ 17 నుంచి రోజు వారీగానే ధర నిర్ణయించడంతో నెల తిరిగేసరికి తడిసిమోపెడవుతోంది.



2

పెట్రోమంట

- భగ్గుమంటున్న పెట్రోల్ ధరలు
- అమల్లోకి రోజువారీ రేట్లు
- తెలియకుండానే వినియోగదారులపై మోత
- నెలరోజుల్లో రూ.4.62 పెరుగుదల
- డీజిల్‌పై 2.11 పైసలు
- సామాన్యులపైనే అధిక భారం



చక్కెర ఫ్యాక్టరీని సర్కారే నడిపించాలి

- కొంటూర్ లిఫ్టు ఇరిగేషన్ పనులను ప్రారంభించాలి
- రైతుకు కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చూడండి
- బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహనాయుడు పిలుపు

2 లో

బీమా డబ్బు అంతేనా?

- చెల్లించని ఉపాధ్యాయుల ప్రీమియం
- సస్పెన్షన్‌లో ఉన్న ఎంఈవో నుంచి రాబట్టేదెట్లా?
- రూ.3లక్షలు కాజేసినా స్పందించని విద్యాశాఖ

2 లో

పల్లెలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



సహకార సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

7 లో

వణికిస్తున్న విషజ్వరాలు

- జిల్లాలో పంజా విసురుతున్న సీజనల్ వ్యాధులు
- రోగులతో కిటకిటలాడుతున్న ఆస్పత్రులు
- వరుస వర్షాలతో విజృంభిస్తున్న దోమలు
- ఆందోళనలో జిల్లా వాసులు

2



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులు

బీమా డబ్బు అంతేనా?

- చెల్లించని ఉపాధ్యాయుల ప్రీమియం
- సస్పెన్షన్‌లో ఉన్న ఎంఈవో నుంచి రాబట్టేదెట్లా?
- రూ.3 లక్షలు కాజేసినా స్పందించని విద్యాశాఖ

మెదక్ రూరల్: ప్రభుత్వ ఉపాధ్యాయుల సొమ్ము కాజేసిన అధికారిపై విద్యాశాఖ ఉదాసీనతగా వ్యవహరిస్తుందా? మూడు లక్షలకు పైగా డబ్బులు స్వాహా అయినా ఇప్పటి వరకు ఆ విషయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఉపాధ్యాయులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయ సంఘాలు, అధికారులు చర్చించి సొమ్ములు చెల్లించేలా ఏర్పాటు చేస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నట్లు కనిపించడంలేదు. ఉమ్మడి మెదక్ మండల ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించిన మూడు నెలల జీవిత బీమా ప్రీమియం డబ్బు రూ. 3.30 లక్షలు గతంలో విధులు నిర్వహించిన మండల విద్యాధికారి స్వాహా చేసిన విషయం తెలిసిందే. డబ్బులు వాడుకున్న వైనంపై పలు పత్రికల్లో కథనాలు కూడా వచ్చాయి. కానీ ఆ విషయంలో విద్యాశాఖ నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేదు. మండల పరిధిలోని 246 మందికి ఉపాధ్యాయులకు సంబంధించి ప్రతీ నెల చెల్లించాల్సిన డబ్బులు. కానీ మండల విద్యాధికారి స్వార్థంతో ఆ డబ్బులు బ్యాంకుల్లో బీమా కంపెనీ ఖాతాలో జమ చేయలేదు. ఉపాధ్యాయులకు సంబంధించిన బీమా ప్రీమియం డబ్బు చెల్లింపు జరకపోవడంతో ఆయా ఉపాధ్యాయులకు ఎల్‌ఐసీ నుంచి మొబైల్‌కు మెసేజ్ లు రావడంతో ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. ఉమ్మడి మెదక్ మండలంలో ఏ ఉపాధ్యాయుడికి సంబంధించిన బీమా డబ్బులు చెల్లింపు జరకపో వ డంతో ఉపాధ్యాయులంతా ఆయా ఉపాధ్యాయ సంఘాల దృష్టికి తీసుకెళ్లి జరిగిన అన్యాయంపై వివరించారు. సదరు ఎంఈవో సస్పెన్షన్‌లో ఉండడంతో సంఘాల నేతలు కూడా ఏం చేయలేని పరిస్థితిలో ఉన్నారు. ఓ ఉపాధ్యాయుడికి అనుకూలంగా నివేదిక ఇచ్చిన దాంట్లో మండల విద్యాధికారి సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే. దీంతో ఎల్‌ఐసీ డబ్బుల విషయం వెలుగులోకి రావడంతో కాజేసిన డబ్బులు రాబట్టేదెట్లా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. రెండు వందల మంది ఉపాధ్యాయులకు సంబంధించిన ప్రీమియం సొమ్ము కాజేసిన సదరు వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని విద్యాశాఖ అధికారులకు జిల్లా అధికారులు సూచించినట్లు తెలిసింది. ఈ ఉదంతం వెలుగులోకి వచ్చి వారం రోజులు గడిచిపోతుంది. అందుకు సంబంధించిన చర్యలేవీ ముందుకు సాగడంలేదు. ఎలాగైన తమ బీమా ప్రీమియం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. కానీ అంత డబ్బు ఎలా చెల్లించాలని వారు మల్లగుల్లలు పడుతున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి డబ్బులు ఎల్‌ఐసీలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఇప్పటి వరకు ఉపా ధ్యాయ సంఘాలు సదరు అధికారితో మాట్లాడినా.. నేడు రేపు అంటూ కాలం వెళ్ల దీస్తున్నట్లు తెలిసింది. వారం రోజులుగా ఇదే విధంగా చెప్పడంతో వారు కూడా ఏమి చేయలేకపోతున్నారు.

చక్కెర ఫ్యాక్టరీని సర్కారే నడిపించాలి

- కొంటూర్ లిఫ్టు ఇరిగేషన్ పనులను ప్రారంభించాలి
- రైతుకు కేంద్రప్రభుత్వ ప్రయోనాలు అందేలా చూడండి
- బీజేపీ కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహానాయుడు పిలుపు

మెదక్ మున్సిపాలిటీ: నిజాంకాలం నాటి నుంచి ఈ ప్రాంతంలో చెరుకు రైతులకు ఆదాయాన్ని సమకూరుస్తున్న ఎన్‌డీఎస్‌ఎల్ చక్కెర కర్మాగారాన్ని ప్రభుత్వమే నడిపించాలని భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటప్పగారి నర్సింహానాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం మాయాగార్డెన్‌లో నిర్వహించిన జిల్లా కిసాన్‌మోర్చ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకొని.. ఎంతో మంది చెరుకు రైతులకు ధైర్యాన్నిచ్చిన ఎన్‌డీఎస్‌ఎల్ చక్కెర కర్మాగారాన్ని తిరిగి ప్రభుత్వం స్వాదీనపర్చుకోవాలన్నారు. రైతుల భాగస్వామ్యమంటూ ఈ ప్రభుత్వం ఫ్యాక్టరీ విషయంలో నాన్చుడు ధోరణి అవలంభిస్తుందని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఫ్యాక్టరీని ప్రభుత్వమే నడిపించాలన్న అప్పటి టీఆర్‌ఎస్ నేతలు ఇప్పుడు ఎందుకు స్వాధీన పర్చుకోవడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ విషయంలో స్పందించి ఎన్‌డీఎస్‌ఎల్ కర్మాగారాన్ని ప్రభుత్వమే నడిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కిసాన్‌మోర్చ మండల, జిల్లా కార్యవర్గ సభ్యులు రైతుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని సూచించారు. అంతే కాకుండా కేంద్రప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్న ఫసల్ భీమా పథకాన్ని అర్హులకు అందేలా చూడాలని పిలుపునిచ్చారు. ఈ పథకంపై రైతుల్లో పూర్తి అవగాహన కల్పించి అండగా ఉండాలని పేర్కొన్నారు. వీటితో పాటు కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని రకాల సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం శ్రీనివాస్, కొండన్ సుభాష్‌చంద్రగౌడ్, కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షుడు నందారెడ్డి, పార్టీ నాయకులు నల్లాల విజయ్, ఇటుకల లింగం, నాగరాజు, ధన్‌రాజ్, దుర్గయ్య, శంకర్, మల్లికార్జున్, రాములు, హనుమంతు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెట్రోమంట!

- భగ్గుమంటున్న పెట్రోల్ ధరలు
- అమల్లోకి రోజువారి రేట్లు
- తెలియకుండానే వినియోగదారులపై మోత
- నెలరోజుల్లోనే పెరిగిన 4.62 పైసలు
- డీజిల్‌పై 2.11 పైసలు
- సామాన్యులపైనే అధిక భారం

మెదక్ అర్బన్: పెట్రోల్, డీజిల్ ధరలు భగ్గుమంటున్నాయి. నెల రోజుల వ్యవధిలో లీటర్ పెట్రోల్ ధర రూ. 4.62 పైసలు, డీజిల్ ధర రూ. 2.11 పైసలు చొప్పున పెరిగాయి. రోజూ వారి ధరల మార్పు విధానంతో తెలియకుండానే వినియోగదారులపై పెను భారం మోపుతున్నాయి.పెట్రోల్ ధర పెరుగుదల కొనసాగుతోంది. ఫలితంగా సామాన్యుడిపై పెట్రోలు భారం పడుతోంది. పెట్రోల్, డీజిల్ ధరల్లో పెరుగుదల, తగ్గుదలపై కేంద్ర ప్రభుత్వం గతంలో పదిహేను రోజులకోసారి నిర్ణయం తీసుకునేది. అయితే జూన్ 17 నుంచి రోజు వారిగానే ధర నిర్ణయిస్తున్నారు. రోజు ఉదయం 6 గంటలకు పెట్రోల్, డీజిల్ ధరలను పెట్రోలియం కార్పొరేషన్లు నిర్ణయించి డీలర్ల సెల్‌ఫోన్లకు ఎస్‌ఎంఎస్ రూపంలో మెసేజ్‌లు జారీ చేస్తాయి. ఆ ఎస్‌ఎంఎస్ ఆధారంగా పెట్రోల్, డీజిల్ ధరలను ఆ రోజు అమలు చేసేందుకు రీడింగ్ మీటర్లను మేనేజర్లు సరిచేస్తారు. అయితే నెల రోజుల ధరలను పరిశీలిస్తే పెట్రోల్‌పై ఇప్పటికీ రూ. 4.62 వరకు పెరిగింది. నెల రోజుల క్రితం పెట్రోల్ రూ. 69 ఉండగా ఇప్పుడు రూ. 73.62 పైసలుగా ధర ఉంది. డీజిల్ ధర కూడా నెల రోజుల క్రితం రూ. 60.29 పైసలు ఉండగా ఇప్పుడు రూ. 62.40 వరకు పెరిగింది. రోజు వారిగా గమనిస్తే ధర పెరగడం తప్ప తగ్గడం లేదు. పెద్ద నోట్ల రద్దు తర్వాత పెట్రోల్ ధరలు అదుపులోకి వస్తాయని సామాన్యులపై భారం ఉండదని పలువురు నాయకులు స్పష్టం చేశారు. కానీ వాటి ధరలు పెరుగుతూనే ఉన్నాయి వినియోగదారులకు భారమవుతోందని, కేంద్ర ప్రభుత్వం స్పందించి ధరలను అదుపు చేయాలని పలువురు కోరుతున్నారు.



పెట్రోల్ పోసుకుంటున్న వినియోగదారుడు

రోజూ ధరలు ఇలా తెలుసుకోవచ్చు

కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ, ఆయిల్ కార్పొరేషన్లు, డీలర్లు, వినియోగదారులు తమ సమీప పట్టణంలోని పెట్రోల్ ధరను ఎస్‌ఎంఎస్, మొబైల్ యాప్, వెబ్‌సైట్స్, హెల్ప్‌లైన్ల నంబర్ల ద్వారా తెలుసుకునే వీలు కల్పించారు. ఇండియన్ ఆయిల్ వినియోగదారులు ఆర్‌ఎస్‌పీ స్పేస్ డీలర్‌కోడ్ అని టైప్ చేసి 92249 92249కు ఎస్‌ఎంఎస్ చేయాలి. వెంటనే ఆ ధర ఎస్‌ఎంఎస్ రూపంలో వస్తుంది. భారత్ పెట్రోలియం వినియోగదారులు ఆర్‌ఎస్‌పీ స్పేస్ డీలర్‌కోడ్ అని టైప్ చేసి 92231 12222కు, హిందుస్తాన్ పెట్రోలియం వినియోగదారులు హెచ్‌పీప్రైస్ స్పేస్ డీలర్ కోడ్ అని టైప్ చేసి 92222 01122కు ఎస్‌ఎంఎస్ పంపించాలి. మొబైల్ యాప్ కోసం అయితే ఇండియన్ ఆయిల్ కస్టమర్లు ఫ్యూల్ ఎట్ ఐవోసీ, భారత్ పెట్రోలియం వినియోగదారులు స్మార్ట్ డ్రైవ్ అనే యాప్‌ను, హిందుస్తాన్ పెట్రోలియం వినియోగ దారులు మై హెచ్‌పీసీఎల్ అనే యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని రోజు వారి పెట్రోల్ ధరలను తెలుసుకోవచ్చు. భారత్ పెట్రోలియం కంపెనీ వారు వినియోగదారుల కోసం 1800224344 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను అందుబాటులో పెట్టారు.

సామాన్యులపై భారం పడుతోంది

- రమేశ్‌చారి, వినియోగదారుడు



పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం ద్వారా సామాన్యులపై భారం పడుతోంది. ప్రజలకు ఇబ్బందులు కలగ కుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రభుత్వం ప్రజల అవసరాన్ని గుర్తించి ధరను నియంత్రించాలి.

ధరలను తగ్గించాలి

- చంద్రారెడ్డి, డ్రైవర్



పెట్రోల్, డీజీల్ ధరలను తగ్గించాలి. రోజూ వారి ధరలు అందుబాటులోకి వచ్చాక ధరలు పెరుగుతూనే ఉన్నాయి కానీ తగ్గడం లేదు. ప్రభుత్వం స్పందించాలి.

పాత పద్ధతే బాగుండేది

- అబ్దుల్‌అజీజ్, స్థానికుడు



పాత పద్ధతిలో పెట్రోల్ ధరల విధానం బాగుండేది. ధర పెరిగినా.. తగ్గినా పత్రికల్లో వచ్చేది. ఇప్పుడు ఎంత ధర పెరుగుతుందో తెలియడం లేదు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. వినియోగదారులు నష్టపోకూడదు.

వణికిస్తున్న విషజ్వరాలు

- పంజావిసురుతున్న సీజనల్ వ్యాధులు
- రోగులతో కిటకిటలాడుతున్న ఆస్పత్రులు
- వరుస వర్షాలతో విజృంభిస్తున్న దోమలు
- ఆందోళనలో జిల్లా వాసులు



ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలు

మెదక్ అర్బన్: సీజనల్ వ్యాధులు పంజా విసురుతున్నాయి. వరుస వర్షాలతో వాతావరణం చల్లగా ఉండడంతో వైరస్ విజృంభిస్తుంది. జలుబు, దగ్గు, వాంతులు, విరేచనాలు, డయేరియా వంటి లక్షణాలతో ఆస్పత్రుల్లో చేరుతున్న వారిసంఖ్య రోజురోజుకూ గణనీయంగా పెరుగుతోంది. పాముకాటు బాధితులు కూడా రోజురోజుకూ పెరుగుతున్నారు. ముఖ్యంగా విషజ్వరాలతో చిన్నారులు ఇబ్బంది పడుతున్నారు. రోగులు పెద్ద సంఖ్యలో చేరుతుండడంతో జిల్లా కేంద్ర, ప్రైవేటు ఆస్పత్రులన్నీ కిటకిటలాడుతున్నాయి. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ప్రతి రోజు 600 మంది దాకా అవుట్ పేషెంట్లుగా, 20కి పైగా మంది ఇన్ పేషెంట్లుగా చేరుతున్నట్లు తెలుస్తోంది. జిల్లా వ్యాప్తంగా ప్రజలు విషజ్వరాల భారిన పడి ఆస్పత్రుల్లో చేరుతున్నారు. వర్షాకాల సీజన్‌లో మురుగు నిల్వ ఉండడం, తాగు నీరు కలుషితం కావడం, దోమలు, ఈగల వ్యాప్తి పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. వైరల్ ఫీవర్ ఒకరి నుంచి మరొకరి ద్వారా వ్యాప్తి చెందుతుండడంతో ఆందోళన కలిగిస్తోంది. ప్రతి కుటుంబంలో ఒకరిద్దరు విష జ్వరంతో బాధపడుతున్నారు. ఇప్పటికే జిల్లా కేంద్ర ఆస్పత్రిలో రెండు రోజుల్లో 20 ఫీవర్, 12 డయేరియా, 4 పాముకాటు కేసులు నమోదయ్యాయి.

దోమల నివారణకు చర్యలేవీ?

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ సిబ్బంది కానీ పట్టణంతో పాటు గ్రామాల్లో దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దోమల వ్యాప్తిని అరికట్టడానికి చర్యలు ముమ్మరం చేయకపోవడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా ఉండాలంటే దోమలు కుట్టకుండా చూసుకోవాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలి. కాచి వడబోసిన నీటిని తాగాలి. అన్నం, తినే పదార్థాలపై మూతలు పెట్టాలి. వేడివేడి ఆహారాన్ని తీసుకోవాలి. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు మూతికి చేతిరూమాలను అడ్డంగా ఉంచుకోవాలి.

అప్రమత్తంగా ఉన్నాం

- వెంకటేశ్వర్‌రావు, డీఎంఅండ్‌హెచ్‌వో

విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. సీజనల్ వ్యాధులపై ప్రజలకు సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లు, ఏరియా ఆస్పత్రుల్లో మందులను అందు బాటులో ఉంచాం. ప్రజలు పరిశుభ్రతను పాటించాలి.



తూప్రాన్‌లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న నేతలు

అక్టోబరులో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్లీనరీ

• రాష్ట్ర అధ్యక్షుడు ఆదినారాయణ

తూప్రాన్: జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్లీనరీని అక్టోబర్ 14, 15 తేదీల్లో మెదక్ జిల్లా తూప్రాన్ వేదికగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఆదినారాయణ పేర్కొన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్‌లోని గీతా స్కూల్‌లో ఆదివారం జిల్లా అధ్యక్షుడు నాగభూషణం అధ్యక్షన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్లీనరీని భారీ స్థాయిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు పెద్దఎత్తున హాజరు కావాలని ఆదినారాయణ కోరారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనాథ్, రాష్ట్ర బాధ్యులు బీఎన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు రాజా, నర్సింలు, వరప్రసాద్ ప్రధానకార్యదర్శి మోహన్‌రావు, గీతాస్కూల్ ప్రిన్సిపాల్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు



తూప్రాన్‌లో తనిఖీలు చేస్తున్న ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

తూప్రాన్: తూప్రాన్ పట్టణ సమీపంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆదివారం ముమ్మర తనిఖీలు చేశారు. జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ (ఉమ్మడి జిల్లా) గాయత్రి ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టారు. హైదర్‌గూడ సమీపంలో నర్సాపూర్ రోడ్డులో ఇన్‌స్పెక్టర్ మోహన్‌కుమార్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. సంగారెడ్డి మార్గంలో వెళ్లే వాహనాలన్నింటిని తనిఖీ చేశారు. ఎక్సైజ్‌కు చెందిన సరుకులు అక్రమంగా రవాణా చేయడంపై ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించినట్లు సీఐ మోహన్‌కుమార్ తెలిపారు. తనిఖీల్లో ఎస్‌ఐ ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో రెండో రోజూ కురిసిన వర్షం



నీట మునిగిన పంట

వెల్దుర్తి: వెల్దుర్తి మండలంలో ఆదివారం సైతం వర్షం కురియడంతో పంట పొలాల్లోకి భారీగా నీరు చేరింది. వెల్దుర్తి సమీపంలోని హల్దివాగు ఆయకట్టు కింద సాగు చేసిన వరి పొలాలు నీట మునిగాయి. కల్వర్టు ద్వారా వాగులోకి చేరేందుకు వెళ్లే నీరుతో పంట పొలాలు కొట్టుకుపోయాయి.

వెల్దుర్తికి నేడు ఎస్పీ రాక

వెల్దుర్తి: వెల్దుర్తి మండల కేంద్రానికి జిల్లా ఎస్పీ చందనాదీప్తి, జిల్లా విద్యాశాఖ అధికారి సరోజినిదేవి రానున్నట్లు వెల్దుర్తి ఎంఈవో యాదగిరి తెలిపారు. సోమవారం వెల్దుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వీజేఎన్ సంస్థ ఆధ్వర్యంలో 2016-17 సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదును అందజేసేందుకు వస్తున్నట్లు తెలిపారు. చేగుంట, రామాయంపేట, మెదక్, చిన్నశంకరంపేట, వెల్దుర్తి మండలాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు రాసి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన 50 మంది విద్యార్థులకు ఈ నగదు ప్రోత్సాహాన్ని అందజేయనున్నట్లు తెలిపారు.

జోరుగా స్వచ్ఛభారత్, హరితహారం

తూప్రాన్/రూరల్: తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో ఆదివారం స్వచ్ఛభారత్, హరితహారం కార్యక్రమాలు జోరుగా నిర్వహించారు. ఓవైపు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపడుతూనే, మరో వైపు హరితహారంలో మొక్కల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టారు. ఆదర్శ గ్రామం మల్కాపూర్‌లో 91వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలో యువకులు ప్రత్యేక కార్యక్రమంగా స్వచ్ఛభారత్‌ను చేపట్టారు. ముప్పిరెడ్డిపల్లిలో హాస్పిటల్ నుంచి మజీదు గల్లీ వరకు శ్రమదానం చేపట్టారు. తూప్రాన్ మండలం ఘనపూర్, అల్లాపూర్, యావాపూర్, మల్కాపూర్‌లలో స్వచ్ఛభారత్ శ్రమదానం, హరితహారం కార్యక్రమాలు చేపట్టారు. ఘనపూర్‌లో 23వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టి శ్రమదానం చేశారు. ఘనపూర్‌లో ఇంటింటికి కొబ్బరి చెట్లను ఆధార్‌కార్డు ఆధారంగా పంపిణీ చేసి, ఇంటింటా నాటించారు. అల్లాపూర్‌లో 23వ వారం స్వచ్ఛభారత్ నిర్వహించగా, యావాపూర్‌లో మురుగు కాల్వలను యువకులు శుభ్రం చేశారు.



ముప్పిరెడ్డిపల్లిలో స్వచ్ఛభారత్ చేపట్టడానికి ముందు, తరువాత

భర్తకు భార్య అంత్యక్రియలు

హవేళీఘణపూర్: భర్త చనిపోవడంతో చివరికి భార్య వెంకటమ్మ తలకొరివి పెట్టిన ఘటన ఆదివారం తిమ్మాయిపల్లిలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబ యజమాని పల్లె రాజయ్య(56) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతిచెందాడు. అతడికి ఇద్దరు కూతుళ్లు ఉండగా ఒక కూతురి వివాహమైంది. మరో కూతురు చదువుకుంటుంది. మృతుడికి తలకొరివి పెట్టేందుకు వారసులు ఎవరూ లేకపోవడంతో చివరికి భార్యనే తలకొరివి పెట్టాల్సి వచ్చింది. అంత్యక్రియల నిర్వహణకు డబ్బులేకపోవడంతో గ్రామస్థులు చందాలు చేసి నిర్వహించారు. ఎవరైనా దాతలు ముందుకొచ్చి పేద కుటుంబాన్ని ఆదుకోవాలని సర్పంచ్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఏసు కోరారు.



అంత్యక్రియలకు వెళ్తున్న భార్య వెంకటమ్మ

నేడు కలాన్‌శెట్టిపల్లికి కలెక్టర్ రాక

వెల్దుర్తి: వెల్దుర్తి మండలంలోని కలాన్‌శెట్టిపల్లికి కలెక్టర్ భారతి హోళికేరి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రానున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి క్రిష్ణన్ తెలిపారు. గ్రామ సమీపంలో నిర్మించిన వైకుంఠధామాన్ని కలెక్టర్ ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు. అధికారులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు.

వాగు సమీపంలో లారీ బోల్తా

చేర్యాల: మండలంలోని గుర్జకుంట-కొమురవెల్లి క్రాస్‌రోడ్డు సమీపంలో ప్రమాదవశాత్తు లారీ బోల్తాపడగా డ్రైవర్‌కు స్వల్పగాయాలయ్యాయి. సిద్దిపేట నుంచి చేర్యాలకు వస్తున్న లారీ కొమురవెల్లి క్రాసింగ్ వద్దకు రాగానే ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో లారీ క్యాబిన్ ధ్వంసంకాగా, డ్రైవర్‌కు గాయాలయ్యాయి. కాగా, లారీ బోల్తాపడిన సమీపంలోనే వడ్రంగి కార్మికుడి డబ్బా ఉండగా త్రుటిలో నష్టం తప్పింది.

రైలు ఢీకొని పశువుల మృతి

జహీరాబాద్: రైలు ఢీకొని ఆరు పశువులు మృతి చెందిన సంఘటన జహీరాబాద్ మండలంలోని అల్లీపూర్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగింది. మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో గ్రామానికి చెందిన సంగారెడ్డి, తిరుపతిరెడ్డి పాలేర్లు 8 పశువులను పొలాలకు తరలిస్తున్న క్రమ ంలో రైలు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. దీంతో నాలుగు గేదెలు, రెండు ఆవులు అక్కడికక్కడే మృతి చెందగా మరో రెండు పశువులు తీవ్ర గాయాలకు గురయ్యాయి.

పేకాట స్థావరాలపై పోలీసు దాడి

నిజాంపేట: నిజాంపేట మండలకేంద్రంలోని రాంపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న ఏడుగురిని ఆదివారం నిజాంపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్‌ఐ ఆంజనేయులు మాట్లాడుతూ పేకాట ఆడుతున్న వ్యక్తుల నుంచి రూ.8వేల నగదు, మూడు బైకులను స్వాధీన పర్చుకున్నట్లు తెలిపారు.



పేకాటరాయుళ్లను చూపుతున్న పోలీసులు

రాజీవ్ రహదారిపై ఘోర ప్రమాదం

• ఆగిన లారీని ఢీ కొట్టిన కారు


• ఇద్దరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

కొండపాక: కొండపాక శివారు మల్లన్న గుట్ట సమీపంలోని రాజీవ్ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కరీంనగర్ జిల్లా గన్నేరువరానికి చెందిన బత్తిని శేఖర్(23) సౌదీలో ఉండి, ఆదివారం స్వగ్రామానికి తిరిగివస్తున్నాడు. శేఖర్‌ను శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఆదివారం తెల్లవారుజామున గన్నేరువరానికే చెందిన కూన సంతోష్(27)కారులో తీసుకుని తండ్రి సమ్మయ్య, అన్నయ్య రమేశ్(28)లు బయలుదేరారు. వారితో సంతోష్ స్నేహితుడైన చొక్కారావుపేటకు చెందిన మహంకాళి అనిల్(28) కూడా ఉన్నాడు. అయితే కొండపాక శివారులో చేరుకున్నారు. అక్కడ ఇనుప చువ్వల లోడుతో ఆగి ఉన్న ట్రాయిలర్‌కు కారు ఢీ కొట్టి లారీ కిందకు దూసుకెళ్లింది. లారీని వెనుకనుంచి ఢీకొట్టగా కారు ముందు సీటులో కూర్చున్న అనిల్, వెనుక సీటులో కూర్చున్న రమేశ్ అక్కడికక్కడే మృతి చెందారు. కారు డ్రైవర్ సంతోష్, శేఖర్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. కారులో ఇరుక్కుపోయిన వారిని 108 అంబులెన్స్ సిబ్బంది, కుకునూర్‌పల్లి పోలీసులు, టోల్‌గేట్ సిబ్బంది బయటకు తీశారు. గాయపడిన వారిని అంబులెన్స్‌లో సిద్దిపేట జిల్లా ఆసుపత్రికి తరలించిన అనంతరం మృతదేహాలతోపాటు ఆసుపత్రికి తరలించారు. రమేశ్ తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. విషయం తెలుసుకున్న గన్నేరువరం గ్రామస్థులు, మృతుల కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటన స్థలానికి వచ్చి విలపించారు.





ప్రమాదంలో మృతి చెందిన రమేశ్ , అనిల్ గాయపడిన శేఖర్



ప్రమాదానికి గురైన కారు

సినిమాలు

నర్సాపూర్

సాయి	జయ జానకి నాయక
శ్రీనివాస	లై

రామాయంపేట

సంతోష్	వివిపీ 2
సాయిరామ్	లై

పెద్దశంకరంపేట

లక్ష్మి	జయ జానకి నాయక

మెదక్

సినీమ్యాక్స్	జయ జానకి నాయక
గంగినేని	అర్జున్‌రెడ్డి
సాగర్	వివిపీ 2

గణేశుడి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి

- మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్
- మెదక్ పట్టణ, గ్రామాల్లోని మండపాల వద్ద అన్నప్రసాద వితరణ
- ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్న ప్రజలు

మెదక్ మున్సిపాలిటీ: గణనాథుడి ఆశీర్వాదం పట్టణ ప్రజలందరికీ ఉండాలని మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ఆకాంక్షించారు. 20వ వార్డులో సూర్య యూత్ గణేష్ మండలి వారు ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఆదివారం చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని విఘ్నేశ్వరుడిని కోరుకున్నట్లు చెప్పారు. మున్సిపల్ పరిధిలో జరిగే అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా చూడాలని కోరుకున్నారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో మల్లికార్జున్‌గౌడ్ పాల్గొన్నారు. ఆయన వెంట సూర్య యూత్ గణేష్ మండలి నాయకులు తదితరులు ఉన్నారు.

మండపాల వద్ద అన్నప్రసాద వితరణ

చిన్నశంకరంపేట: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద ప్రజలకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ఆదివారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని సాయి మందిరం ఆవరణలో ఏర్పాటు చేసిన గణష్ యూత్ మండపం వద్ద ప్రముఖ వ్యాపారి బెజ్జుగామ్ వెంకటేశ్వర్లు కుటుంబీకులు, బీసీ కాలనీలో ఆదర్శ యూత్ గణేష్ మండపం వద్ద రాజాగౌడ్, గ్రామాల్లోని మండపాల వద్ద అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.

టేక్మాల్ మహంకాళి ఆలయంలో

టేక్మాల్: మండల కేంద్రమైన టేక్మాల్‌లోని మహంకాళి ఆలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపతి నవరాత్రోత్సవాల్లో భాగంగా దాతల సహకారంతో భక్తులకు అన్నప్రసాదాన్ని అందిస్తున్నట్లు ఆయా మండపాల నిర్వాహకులు తెలిపారు. అలాగే రాత్రివేళల్లో భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

టేక్మాల్‌లోని పబ్బతి హనుమాన్, లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాల ఆవరణలో అలంకరించిన మండపాల్లో ఏర్పాటు చేసిన గణేష్ ప్రతిమలకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని పబ్బతి హనుమాన్, శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాల నిర్వాహకులు తెలిపారు.



మెదక్‌లోని 20వ వార్డులో సూర్య యూత్ గణేష్ మండలి ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్

నిజాంపేటలో

నిజాంపేట: మండల కేంద్రంలోని దుర్గా యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయక మండపం వద్ద ఆదివారం పేదలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. పేద ప్రజల కోసం దుర్గా యూత్ నిజాంపేటలో అన్ని కార్యక్రమాల్లో పాలుపంచుకుంటోంది. ఆదివారం ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సిద్దిక్ మాట్లాడుతూ తమ యూత్ సమష్టిగా ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమలగౌడ్, మాజీ సర్పంచ్ సత్యనారాయణ, శ్రీకాంత్‌గౌడ్ పాల్గొన్నారు.

హవేళీఘణపూర్‌లో

హవేళీఘణపూర్: మండల పరిధిలోని కూచన్‌పల్లి గ్రామంలో హనుమాన్ గణేష్ మండలి వారు ఆదివారం గ్రామస్థులకు అన్నప్రసాదాన్ని అందజేశారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






టేక్మాల్‌లో ప్రజలకు అన్నప్రసాద వితరణ, నిజాంపేటలో దుర్గా యూత్ మండలి నెలకొల్పిన గణేశుడి విగ్రహం, టేక్మాల్‌లోని పబ్బతి హనుమాన్, లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాల ఆవరణల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి ప్రతిమలు

ప్రతి మనిషిలోనూ దైవచింతన ఉంటుంది

- విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ యాదయ్య



సిద్ధేశ్వరస్వామిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న యాదయ్య

హవేళీఘణపూర్: ప్రతి మనిషిలోనూ దైవచింతన ఉంటుందని విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ యాదయ్య అన్నారు. మండల పరిధి ముత్తాయికోట గ్రామంలోని సిద్ధేశ్వరస్వామిని ఆదివారం ఆయన కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పూజారి గోవింద్ మహరాజ్‌చే ఆశీర్వాదం పొందారు. ఆలయానికి వచ్చిన భక్తులు మొక్కులను చెల్లించుకున్నారు.

గణనాథులకు ఘనంగా పూజలు



హోమంలో పాల్గొన్న భక్తులు

మెదక్ రూరల్: గణపతి నవరాత్రుల్లో భాగంగా మండపాల్లో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలకు భక్తులు ఘనంగా పూజలు చేస్తున్నారు. ప్రత్యేక పూజలతో పాటు హోమాలు కూడా జరుగుతున్నాయి. మెదక్ పట్టణంలోని మార్కెట్‌లో బాల గణనాథుల మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఆదివారం కొత్త అపర్ణ చంద్రమోహన్ దంపతుల ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- టీసీపీఎస్‌ఈఏ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి యెల్లం

మెదక్ అర్బన్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలోని చిల్డ్రన్స్ పార్కులో ఆదివారం టీసీపీఎస్‌ఈఏ ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. టీసీపీఎస్‌ఈఏ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి యెల్లం మాట్లాడుతూ సీపీఎస్ విధానంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు అభద్రతా భావంలో ఉన్నారన్నారు. అకాల మరణం పొందిన సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలు రోడ్డున పడి దయనీయ స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ ఈ విధానం ఉద్యోగుల పట్ల శాపంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాజ్, పీఆర్టీయూ నాయకులు శ్రీనివాస్, ఆంజనేయులు, నరేందర్, నర్సింలు, వెంకటయ్య, రవి పాల్గొన్నారు.

'సీపీఎస్ అంతమయ్యే వరకు ఉద్యమం'

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం అంతమయ్యే వరకు ఉద్యమిస్తామని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి బాధ్యులు ప్రణీద్ కుమార్, మల్లారెడ్డి, సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ జాక్టో మెదక్ ఆధ్వర్యంలో 'సీపీఎస్ అంతం జాక్టో పంతం'పై జిల్లాలోని పలు సంఘాల పిలుపుమేరకు సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఐబీ నుంచి ర్యాలీ నిర్వహించి, జిల్లా కలెక్టర్, డీఈవోకు మెమోరాండం సమర్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జాక్టో సభ్యుడు యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీసీపీఎస్‌ఈఏ నాయకులు

ఫొటో, వీడియోగ్రాఫర్స్ నూతన కార్యవర్గం ఎన్నిక

మెదక్ అర్బన్: మెదక్ ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా కేంద్రంలోని ద్వారకా గార్డెన్‌లో ఓటింగ్ విధానంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా రఘుగౌడ్, చందు, శ్రీనివాస్, చంద్రశేఖర్, నాగరాజు, నర్సింలు, ఈశ్వర్, వంశీ, గిరి, శ్రీనివాస్ ఎన్నికయ్యారు.



ఎన్నికయిన అసోసియేషన్ నూతన కార్యవర్గం

మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ గూటికి మాజీ సర్పంచ్

మెదక్ రూరల్: మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ భీమయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. హవేళిఘణాపూర్ మండల కొత్తపల్లి గ్రామ మాజీ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారు. శనివారం మెదక్ ఆర్‌అండ్‌బీలో జరిగిన కాంగ్రెస్ మండల నేతల సమావేశంలో భీమయ్య ఆ పార్టీలో చేరారు. ఆయనకు మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ మామిళ్ల ఆంజనేయులు, శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్దయ్య, సిద్దిరాములు, షాకిర్‌తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ బీమయ్య

మాది ప్రజా ప్రభుత్వం

- వ్యవసాయ రంగానికి పెద్దపీట
- డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట: మాది ప్రజా ప్రభుత్వం.. పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నాం.. ప్రతిఒక్కరూ ఆర్థికంగా ఎదిగేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రమిస్తున్నారని డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె రామాయంపేటలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందేలా చూస్తున్నామన్నారు. భవిష్యత్తులో రైతులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం రైతు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తుందన్నారు. గ్రామ, మండల, రాష్ట్రస్థాయిల్లో కమిటీల ఏర్పాటు పూర్తవగానే సెప్టెంబరు 15న ఈ కమిటీలను లాంఛనంగా ప్రారంభించబోతున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం తాగునీటి సరఫరా, చెరువుల మరమ్మతులపై దృష్టి సారించిందన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద కుటుంబాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని పద్మారెడ్డి చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీపీ పుట్టి విజయలక్ష్మి, మండల ఉపాధ్యక్షుడు పల్లె జితేందర్‌గౌడ్, ఏఎంసీ చైర్మన్ గంగ నరేందర్, రామాయంపేట సర్పంచ్ ప్రభావతి, నాయకులు పుట్టి యాదగిరి, బాదె చంద్రం, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ నిర్మాణం కుట్రలో భాగమే

- వాస్తవానికి ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మించాలి
- ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి
- మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి డిమాండ్


పట్లోళ్ల శశిధర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: ప్రజాభిప్రాయం మేరకు నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాల్సిన స్థలంలో టీఆర్ఎస్ నాయకులు కుట్రతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించాలనుకోవడం దారుణమని మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం ఏర్పాటు విషయంలో ప్రజలు ఇప్పటికే స్పష్టత ఇచ్చారని, అయినప్పటికీ టీఆర్ఎస్ నాయకులు, ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి ఆ స్థలంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు ఏర్పాట్లు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆర్డీవో, ఇరిగేషన్, వెటర్నరీ ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికే శిథిలావస్థకు చేరుకున్న విషయాన్ని వారు గమనించడంలేదన్నారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ నిర్మాణానికి స్థలం ఉందని శశిధర్‌రెడ్డి సూచించారు. కలెక్టరేట్ స్థలంలో క్యాంపు కార్యాలయ నిర్మాణం ఆలోచన విరమించుకోకపోతే ఆందోళనకు దిగుతామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా ప్రభు



అల్లాదుర్గం: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అల్లాదుర్గం మండల అధ్యక్షుడిగా కె.ప్రభును నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు శేషారెడ్డి తెలిపారు. మండలంలోని బహిరన్‌దిబ్బ గ్రామానికి చెందిన ప్రభు కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం కృషి చేశారని, ఆయన సేవలను గుర్తించిన మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ ఈ బాధ్యతలను అప్పగించినట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ప్రభు విలేకరులతో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానన్నారు. తన నియామకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు జాతీయ క్రీడల దినోత్సవం

మెదక్ అర్బన్: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం పీఈటీ క్లబ్ ఆధ్వర్యంలో 3 కేఎమ్, 1 కేఎమ్ రన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మధుసూదన్, మాధవరెడ్డి తెలిపారు. ఉదయం 7 గంటలకు నర్సాపూర్ చౌరస్తా(వెల్కంబోర్డు) నుంచి ధ్యాన్‌చంద్ చౌరస్తా వరకు బాలురకు 3 కేఎమ్, కొత్త బస్టాండ్ నుంచి ధ్యాన్‌చంద్ చౌరస్తా వరకు బాలికలకు పరుగు పందెం ఉంటుందన్నారు. ఈ పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచిన వారికి ప్రథమ బహుమతి కింద సైకిల్, ట్రాక్‌సూట్ కిట్ అందజేయడం జరుగుతుందన్నారు. రన్‌లో పాల్గొనే యువకులు 9676000372, 8985536704, 8985324394 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని వారు సూచించారు.

ముంచుకొస్తున్న గడువు

- అల్లాదుర్గం మండలంలో ఈ-పాస్ విధానం అమలులో ఇబ్బందులు
- మొరాయిస్తున్న మిషన్లు
- ఆందోళనలో రేషన్ డీలర్లు, వినియోగదారులు
- గడువు పెంచాలని ప్రభుత్వాన్ని కోరాం : తహసీల్దార్


అల్లాదుర్గంలో ఈ-పాస్ ద్వారా సరుకులిస్తున్న రేషన్ డీలర్

అల్లాదుర్గం: రేషన్ సరుకుల పంపిణీలో అవకతవకలకు తావివ్వకూడదన్న సదుద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ-పాస్(ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సెల్) విధానం అమలులో అల్లాదుర్గం మండలంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఓవైపు ప్రభుత్వం నిర్దేశించిన గడువు ముగుస్తుండటం, మరోవైపు ఈ-పాస్ మిషన్లు మొరాయిస్తుండటంతో రేషన్ డీలర్లు, వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. మండలంలో 21 రేషన్ షాపుల్లో ఈ విధానాన్ని అమలు చేసేందుకు అధికారులు ఈ-పాస్ మిషన్లను అందజేశారు. ఈ విధానం అమలయితే వినియోగదారులు మోసపోకుండా, సరుకులు పక్కదారి పట్టకుండా ఉంటాయి. అంతేకాకుండా వినియోగదారులు తీసుకున్న రేషన్ సరుకులకు సంబంధించిన సమాచారం కూడా వారి సెల్ నంబర్లకు మెసేజ్ రూపంలో తక్షణమే అందుతుంది. ఇంతవరకు బాగానే ఉన్నా రేషన్ డీలర్లకు అందించిన ఈ-పాస్ మిషన్లు మొరాయిస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నామని రేషన్ లబ్ధిదారులు తెలిపారు. కొన్ని షాపుల్లో ఎలక్ట్రానిక్ తూకాలు పని చేయకపోవడంతో లబ్ధిదారులకు రేషన్ సరుకులు అందడం లేదన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పనిచేయని ఈ-పాస్ మిషన్ల గురించి సంబంధిత అధికారులకు విన్నవించినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని పలువురు రేషన్ డీలర్లు తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఈ విధానం అమలు కోసం మరికొంత సమయాన్ని పొడగించాలని మండల రేషన్ డీలర్లు కోరుతున్నారు.


రేషన్ షాపు వద్ద సరుకుల కోసం వచ్చిన లబ్ధిదారులు

పనులు మానుకోవాల్సి వస్తోంది

- అంజియాదవ్, రేషన్ లబ్ధిదారుడు, అల్లాదుర్గం



ఈ-పాస్ మిషన్లు పనిచేయకపోవడంతో సరుకుల కోసం వ్యవసాయ పనులు మానుకుని రేషన్ షాపుల చుట్టూ తిరుగుతున్నాం. కొందరి వృద్ధుల వేలిముద్రలు సైతం రాకపోవటంతో వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

గడువును పొడగించాలి

- సత్యనారాయణ, డీలర్ల సంఘం అధ్యక్షుడు



ఈ-పాస్ విధానం బాగానే ఉన్నా తూకం మిషన్లు తరచుగా మొరాయిస్తుండడంతో ఇబ్బంది పడుతున్నాం. చాలా రేషన్ షాపుల్లో ఈ విధానం అమలు పూర్తికాలేదు. ప్రభుత్వం గడువును పొడగిస్తే బాగుంటుంది.

కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం

- అమీనుద్దీన్, తహసీల్దార్



మండలంలో ఈ-పాస్ అమలులో ఇబ్బందులున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై పౌరసరఫరాల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం. పనిచేయని ఈ-పాస్ మిషన్ల మరమ్మతుకు సాంకేతిక నిపుణులను పంపిస్తామని అధికారులు తెలిపారు.

గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చాలి

- సేవాలాల్ సంఘం అధ్యక్షుడు సామ్యా నాయక్ డిమాండ్

అల్లాదుర్గం: అభివృద్ధిలో వెనుకబడిన గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని సేవాలాల్ సంఘం అధ్యక్షుడు సామ్యా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్ గిరిజన తండాలో సంఘం నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంతో కాలంగా ఉన్న గిరిపుత్రుల సమస్యలను పరిష్కరించాలంటే ప్రభుత్వం ఒక టి,రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న గిరిజన తండాలను కలుపుతూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలన్నారు. 500 మంది జనాభా ఉన్న గిరిజన తండాలను పంచాయతీలుగా మారుస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు పట్టించుకోక పోవటం శోచనీయమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తండాల అభివృద్ధి కోసం గ్రామ పంచాయతీలుగా మార్చాలని సామ్యానాయక్ కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు మాణిక్‌రాజ్, నాయకులు సంతోష్, మదన్, రాములు, రమేష్, ప్రకాష్, శ్రీకాంత్, సుమన్, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సామ్యా నాయక్

వైభవంగా కొనసాగుతున్న గణపతి నవరాత్రోత్సవాలు


బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద పూజలు చేస్తున్న మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్

పెద్దశంకరంపేట: మండలంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను వైభవం నిర్వహిస్తున్నారు. మండల కేంద్రంలో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని, నీలికుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలో 106 గణేశ్ మండపాలను ఏర్పాటు చేశారని స్థానిక ఎస్ఐ విజయ్‌రావ్ తెలిపారు. ఆయా మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.


నీలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రతను పాటించాలి

● జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి

శివ్వంపేట: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటాజీ అన్నారు. మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహంలో ఆదివారం ఆయన మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మెను ప్రకారం భోజనం సక్రమంగా అందిస్తున్నారా, దుప్పట్లు, పరుపులు పంపిణీ చేశారా అని విద్యార్థులను అడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుబెల్లా టీకాలు వేయించుకోని వారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేయించుకోవాలని సూచించారు. బాలుర వసతి గృహంలో కంపౌండ్‌వాల్ లేక పశువులు రావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వార్డెన్ శేఖర్ ఆయన దృష్టికి తసుకొచ్చారు.

'కొప్పులపల్లి ఘటనపై చర్యలు తీసుకోవాలి'

నర్సాపూర్: వెల్దుర్తి మండలం కొప్పులపల్లిలో చెరువులో చేప పిల్లలు చనిపోవడానికి కారణమైన వారిని గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దిగంబర్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కుట్రపూరితంగా విషప్రయోగం చేసి చేపలు చంపడం అమానుషమని ఆయన పేర్కొన్నారు. చేపలు చనిపోవడంతో ఉపాధి కోల్పోయిన మత్స్య కారులకు పరిహారం చెల్లించి ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం వర్షాలు పడుతుండటంతో చెరువుల్లోకి నీరు వస్తున్నందున ప్రభుత్వం నాణ్యమైన చేప పిల్లలు ఇదే సమయంలో చెరువుల్లో వదులాలని దిగంబర్‌రావు కోరారు.

నేడు కలెక్టరేట్ ఎదుట కార్మికుల ధర్నా

శివ్వంపేట: మెదక్ జిల్లా కేంద్రంలో పీఎఫ్, ఈఎస్ఐ, డీసీఎల్ కార్యాలయాలతో పాటు వంద పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఈనెల 28న ధర్నా చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎ.మహేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన శివ్వంపేటలో విలేకరులతో మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ఈఎస్ఐ, పీఎఫ్, డీసీఎల్ కార్యాలయాలతో పాటు ఈఎస్ఐ ఆసుపత్రి లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈనెల 28న కలెక్టరేట్ వద్ద ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమానికి పరిశ్రమల కార్మికులు, అసంఘటిత కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చిట్కూల్‌లో ఈ-పాస్‌తో రేషన్ సరుకులు

చిలప్‌చేడ్: మండలంలోని చిట్కూల్ గ్రామ పంచాయతీలో ఆదివారం ఈ-పాస్ మిషన్ ద్వారా రేషన్ సరుకులను అందజేస్తున్నట్లు డీలర్ శశికళ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది వరకు మామూలుగా కార్డుల్లో పేర్లను చూసి ఇచ్చేవారమని, ఇక నుంచి ఆధార్ కార్డు ఆధారంగా కుటుంబసభ్యుల వేలి ముద్రలు తీసుకొని రేషన్ సరుకులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శేఖమ్మ నారాగౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ సుధాకర్, టీఆర్ఎస్ నాయకుడు హకీం, గ్రామస్థులు పాల్గొన్నారు.

చాముండేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు

చిలప్‌చేడ్: మండలంలోని చిట్కూల్ గ్రామ శివారులో వెలసిన చాముండేశ్వరీ ఆలయంలో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంగారెడ్డి, పటాన్‌చెరు, జోగిపేట, నారాయణఖేడ్, సిద్దిపేట, మెదక్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారికి కుంకుమార్చనలు, ఒడిబియ్యం పోసి ముడుపులు చెల్లించుకున్నారు. వాహనదారులు వాహనాలను పూజలు చేయించుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ పూజారి ప్రభాకర్‌శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

నల్లపోచమ్మ ఆలయంలో భక్తుల సందడి

కౌడిపల్లి: మండలంలోని తునికి నల్లపోచమ్మ ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. శ్రావణమాసం పూర్తయిన సందర్భంగా వందలాది మంది భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయం చుట్టూ బోనాలను ఊరేగించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి శివప్ప ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కురుస్తున్న వర్షం.. రైతుల్లో హర్షం

చిలప్‌చేడ్: మండలంలో రెండ్రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు లేక పంటలు సరైన ఎదగ లేదని, ఈ వర్షం కారణంగా పంటలు ఏపుగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ వర్షం రెండు వారాల క్రితం కురిసినట్లయితే మంచి దిగుబడులు వచ్చేవని, ఇప్పటికైనా ఈ వర్షం కారణంగా తమకు మేలే కలుగుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా ఈ వర్షం కారణంగా బోరుబావుల్లో నీటి శాతం పెరుగుతుందన్నారు.

వర్షం వస్తే మధ్యాహ్న భోజనం బంద్

● మండలంలో 26 పాఠశాలల్లో వంట గదులు లేక ఇబ్బందులు

● పట్టించుకోని అధికారులు



రంగంపేట పాఠశాలలో ఆరుబయట వండుతున్న మధ్యాహ్న భోజనం

కొల్చారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు నీరుగారుతున్నాయి. కొల్చారం మండలంలోని 26పాఠశాలల్లో మధ్యాహ్న భోజన గదులు లేక నిర్వాహకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం బంద్ చేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలోని రంగంపేట, కోనాపూర్, అంసానిపల్లి తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో వంట గదులు లేక ఆరు బయటే వండుతున్నారు. గతంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో మండలానికి 26 వంట గదులను మంజూరు చేశామని తెలిపారు. నేటికీ కూడా వంట గదులకు నిధులు మంజూరు కాకపోవడంతో ఉపాధ్యాయులు, గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిసార్ల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాలకు చెందిన మధ్యాహ్న భోజన నిర్వాహకులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంట గదుల కోసం నిధులు మంజూరు చేసి నిర్మాణం పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గణేష్ మండపాల వద్ద అన్నదానం



ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న టీఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్

నర్సాపూర్: గణేష్ నవరాత్రుల సందర్భంగా నర్సాపూర్ పట్టణంలో ఏర్పాటు చేసిన పలు మండపాల వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బస్టాండు సమీపంలోని ఛత్రపతి యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపం వద్ద విష్ణు ఏజెన్సీకి చెందిన వ్యాపారి సహకారంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమాన్ని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్, సీఐ తిరుపతిరాజ్, ఎస్ఐ వెంకటరాజ్‌గౌడ్ ప్రారంభించారు. అదేవిధంగా పోస్టాఫీస్ సమీపంలోని త్రినేత్ర యూత్ వినాయక మండపం వద్ద కె.నెల్లూర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాల్దాస్ మల్లేశ్‌గౌడ్, ఎంపీటీసీలు రాజేందర్, సురేశ్, ఛత్రపతి యువసేన యూత్ సభ్యులు గోపి గౌడ్, ఆంజనేయులుగౌడ్, ప్రవీణ్, నరేశ్, శ్రీను, శ్రీకాంత్, అనిల్, సంతోష్, శ్రీధర్, త్రినేత్ర యూత్ సభ్యులు శ్రీధర్, మహేశ్, మురళి, నర్సింగ్, ఇటూరి శివకుమార్, జి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

గొల్లపల్లిలో ప్రత్యేక పూజలు

నర్సాపూర్‌రూరల్: మండలంలోని గొల్లపల్లి గ్రామంలోని కేతకి భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో ఆదివారం తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాల్దాస్ రాధామల్లేశ్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి హరిప్రసాద్‌శర్మ, యువకులు తదితరులున్నారు.



గొల్లపల్లిలో వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్

చిన్నఘణాపూర్‌లో

కొల్చారం: మండలంలోని చిన్నఘణాపూర్ గ్రామంలో ఆదివారం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామంలోని ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వివిధ సంఘాల ఆధ్వర్యంలో పండుగ సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు మధుసూదన్‌రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

'హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలి'

కౌడిపల్లి: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఉండి మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలను నాటి లక్ష్యాన్ని చేరుకోవాలని జిల్లా మైనార్టీ సెల్ అధికారి వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఆదివారం కౌడిపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలతో హరితహారంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ సెల్ అధికారి వినోద్‌కుమార్ పలు సూచనలు చేశారు. ఆయా గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ మిగులు భూములు, రహదారులకు ఇరువైపులా మొక్కలను నాటేందుకు పాలకవర్గం తీర్మానాలు చేయాలన్నారు. వాతావరణంలో పెరుగుతున్న వాయు కాలుష్యం నిర్మూలించేందుకు ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలను నాటి కాపాడాలన్నారు. కౌడిపల్లి మండలంలోని 17 పంచాయతీలు, తండాల్లో ఒకలక్ష మొక్కలు, చిలప్‌చెడ్ మండలంలో 75వేల మొక్కలను నాటాల్సి ఉంటుందన్నారు. టార్గెట్ పూర్తి చేయడానికి అందరు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, ఎంపీడీవో సత్యనారాయణ, ఉపాధి హామీ ఏపీవో అంజిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



కౌడిపల్లిలో హరితహారం సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మైనార్టీ సెల్ అధికారి వినోద్

బీజేపీ బలోపేతానికి కృషి

● రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంచందర్‌రావు

నర్సాపూర్: బీజేపీని నర్సాపూర్ నియోజకవర్గంలో గ్రామగ్రామాన బలోపేతం చేయడానికి ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్.రాంచందర్‌రావు పేర్కొన్నారు. ఆదివారం నర్సాపూర్‌లోని పార్టీ కార్యాలయంలో బూత్ స్థాయిలో శక్తి కేంద్రాల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాంచందర్‌రావు మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్ఠ పరిచి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలలోకి తీసుకుపోవడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో బీజేపీ బలమైన శక్తిగా మారడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజేందర్, జిల్లా నాయకుడు శంకర్, పార్టీ మండలాధ్యక్షుడు మాణయ్య, నాయకులు లక్ష్మణ్, అంజి, కళ్యాణ్, వినోద్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన రెడ్డిపల్లి యువకులు

రెడ్డిపల్లికి చెందిన పలువురు యువకులు రాంచందర్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. చేరిన వారిలో శ్రవణ్‌గౌడ్, రాజుగౌడ్, శివరాంగౌడ్, నరేశ్‌గౌడ్, రఘుపతి, కృష్ణతో పాటు తదితరులు ఉన్నారు.

సినిమాలు
వెంకటేశ్వర(తూప్రాన్)
నేనే రాజు నేనే మంత్రి
పావని(వెల్దుర్తి)
ఫిదా


చెక్కును అందజేస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రామలింగారెడ్డి

కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

● ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

తూప్రాన్: కార్యకర్తలకు టీఆర్ఎస్ అండగా ఉంటుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో కార్యకర్త కుటుంబానికి దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డితో కలిసి చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీఆర్ఎస్ సభ్యత్వం కలిగిన కార్యకర్తలకు పార్టీ గ్రూప్ ఇన్సూరెన్స్ చేయించామన్నారు. మనోహరాబాద్‌కు చెందిన కార్యకర్త కేశబోయిన కృష్ణ గతేడాది రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా, అతడి భార్య అనురాధకు రూ. 2 లక్షల చెక్‌ను ఎంపీ ప్రభాకర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ర్యాకల శేఖర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ ర్యాకల కృష్ణగౌడ్, ఫాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీశైలంగౌడ్, డైరక్టర్లు మన్నె నాగరాజు, మంగ్యానాయక్, నాచారం ట్రస్టు డైరక్టర్లు చంద్రారెడ్డి, విఠల్, కోనాయపల్లి సర్పంచ్ యంజాల ప్రభాకర్‌రెడ్డి, నాయకులు సోములు యాదవ్, రాజుయాదవ్, సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

'డబుల్‌బెడ్‌రూం' దరఖాస్తులపై విచారణ


విచారణ చేస్తున్న వీఆర్‌వోలు

వెల్దుర్తి: ప్రభుత్వం ఇల్లు లేని పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరించగా వెల్దుర్తి పంచాయతీలో 300 దరఖాస్తులు రాగా ఆదివారం వీఆర్‌వోలు అర్జున్‌రెడ్డి, అంజమ్మ, భూపతిరావు, యాదగిరి విచారణ చేపట్టారు. దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలించారు. వెల్దుర్తి పంచాయతీతో పాటు శేరిల, చర్లపల్లిలో పరిశీలిన నిర్వహించారు. అర్హులైన వారిని గుర్తించి, నివేదికలు అధికారులకు సమర్పిస్తామని తెలిపారు.

'కులవృత్తి రక్షణకు పోరాటాలే మార్గం'

చేగుంట: గౌడ కులవృత్తి సంరక్షణకు పోరాటాలే మార్గమని తెలంగాణ గౌడజన హక్కుల పోరాటాల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన చేగుంటలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఆదివారం నిర్వహించిన మెదక్ జిల్లా ద్వితీయ మహాసభలకు ముఖ్యఅతిథిగా హాజరై గౌడకులస్తులనుద్దేశించి మాట్లాడారు. గీత వృత్తిని నిర్వీర్యం చేయడం కోసం ప్రభుత్వాలు పనిగట్టుకున్నాయని, కులవృత్తిని రక్షించడం కోసం పోరాటాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గతంలో కూడా వైఎస్ఆర్ ప్రభుత్వం హైదరాబాద్ పట్టణంలో కల్లుదుకాణాలను నిషేధించడంతో గౌడకులస్తుల ఉపాధి కోల్పోయారని అదే రీతిలో కేసీఆర్ ప్రభుత్వం కూడా దాడులు చేయిస్తున్నట్లు తెలిపారు. గీతకార్మికుల సంక్షేమం కోసం ప్రతి గ్రామంలో ఐదెకరాల స్థలం కేటాయించాలి, కార్పొరేషన్‌కు రూ. 500 కోట్లు కేటాయించాలని కోరుతూ పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కుమార్‌గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి బాల్‌రాజ్‌గౌడ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, కిషన్‌గౌడ్, కుమార్‌గౌడ్, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గౌడజన హక్కుల నేత నర్సాగౌడ్

పల్లెల అభివృద్ధికి నిరంతర కృషి

● మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంట: గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ నిధులు మంజూరు చేస్తామని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఇబ్రహీంపూర్‌లో ఎంపీ నిధులతో నిర్మించిన సహకార సంఘ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఎంపీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామన్నామని గత ఎమ్మెల్యే గొప్పగా చెప్పుకున్నారని, పైపై మెరుగులే తప్ప అభివృద్ధి చేసిందేమీలేదని ఆయన ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన సొంత జిల్లా మెదక్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. సహకార వ్యవస్థ గత పాలకుల హయాంలో నష్టాల బాటలోఉండగా టీఆర్ఎస్ ప్రభుత్వం లాభాలబాటలోకి తీసుకొచ్చినట్లు, మూడేళ్లలో 45 బ్యాంకులను ఏర్పాటు చేసినట్లు ఎంపీ తెలిపారు.


మాట్లాడుతున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ఇబ్రహీంపూర్ సహకార సంఘ భవన నిర్మాణానికి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి రూ.10 లక్షలు ఇచ్చారన్నారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రజలు సహకరించడం గొప్ప విషయమన్నారు. త్వరలోనే రైతు సమన్వయ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. సెప్టెంబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కమిటీలు ఏర్పాటవుతాయని తెలిపారు. లంచాలు ఇవ్వకుండా రెవెన్యూ శాఖలో ఏపనీ జరగడంలేదని, రెవెన్యూశాఖలో జరిగే అవినీతికి చెక్ పెట్టడం కోసమే భూ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయిస్తున్నట్లు తెలిపారు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు లేనిచోట తహసీల్దార్లు భూ రిజిస్ట్రేషన్ చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపీ ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే రామలింగారెడ్డి కార్యాలయ ఆవరణలో మామిడి మొక్కలను నాటారు. కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి వెంకట్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ నారాయణరెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశం, ఇబ్రహీంపూర్ సర్పంచ్ నాగభూషణం, నార్సింగి సొసైటీ చైర్మన్ తావుర్యానాయక్, వైస్ చైర్మన్ అంజాగౌడ్, ఎంపీటీసీ రాములు, ఏఎంసీ చైర్‌పర్సన్ సుజాత, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధలు, అధికారులు, సహకార సంఘ డైరెక్టర్లు పాల్గొన్నారు.


మొక్కకు నీళ్లు పోస్తున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

తూప్రాన్‌ను అభివృద్ధి చేయండి

● ఎంపీ ప్రభాకర్‌రెడ్డికి స్థానిక నేతల వినతి

తూప్రాన్: "తూప్రాన్ పట్టణంలో అభివృద్ధి కుంటుపడింది. మురుగు కాల్వలు, సీసీ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. సమస్యలను పరిష్కరించండి" అంటూ మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి తూప్రాన్ ఎంపీపీ గుమ్మడి శ్రీనివాస్, పార్టీ పట్టణాధ్యక్షుడు సతీష్‌చారి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ఆదివారం విన్నవించుకున్నారు. స్పందించిన ఎంపీ మంగళవారం పట్టణంలో పర్యటించనున్నట్లు తెలిపారు. పట్టణంలో గడ ప్రత్యేక అధికారి హన్మంతరావు, ఇంజనీరింగ్ అధికారులతో పర్యటన చేయనున్నట్లు ఎంపీ వివరించారు. ఆయనవెంట పార్టీ నాయకులు బ్రాహ్మణపల్లి వెంకట్‌రెడ్డి, కొట్టముల ఉపేందర్, ఆంజి, ప్రవీణ్‌కుమార్, రాజు, వార్డుసభ్యుడు ధన్‌రాజ్, దేవత రమేష్ తదితరులున్నారు.


ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రమిస్తున్న నాయకులు

విజయవంతమైన వైద్య శిబిరం

నార్సింగి(చేగుంట): నార్సింగిలోని ప్రాథమిక పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ ఆఫ్ మేడ్చెల్ సౌజన్యంతో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో నార్సింగి సర్పంచ్ అంజమ్మ, ఉప సర్పంచ్ విజయ్‌కుమార్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ పాల్గొనగా వందలాది మంది పరీక్షలు చేయించుకున్నారు. సుమారు 25 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్ల కోసం మేడ్చెల్‌కు తర లించారు. కార్యక్రమంలో నాక్యూర్ హాస్పిటల్, అ జంతా ఫార్మా వైద్య బృందం పరీక్షలు నిర్వహించగా శ్రీ మల్లారెడ్డి, పీవీ నర్సింగరావు, డాక్టర్ హరిత్‌రెడ్డి, డాక్టర్ మహేశ్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ బూటకం

● కాంగ్రెస్ తూప్రాన్ ఉమ్మడి మండలాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి

తూప్రాన్‌రూరల్: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపె ప్రభుత్వం చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణ పచ్చి బూటకమని, ముఖ్యమంత్రి ఆడుతున్న నాటకమని తూప్రాన్ ఉమ్మడి మండలం కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి తమ పార్టీ అడ్డు తగులుతున్నట్లు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఆయన ఖండించారు. ఈ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రూపకల్పన జరిగిన మాట వాస్తవమేనని, ప్రాజెక్టుకు తాము వ్యతిరేకం కానేకాదని, రైతుల నుంచి బలవంతంగా భూములను లాక్కోవద్దంటున్నామని తెలిపారు. భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లించి పునరావాసాన్ని కల్పించి భూములు తీసుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ సదస్సులకు బాధిత రైతులెవరూ రావడం లేదని, అంతా టీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి ప్రజాభిప్రాయాన్ని ఖూనీ చేస్తున్నారని భాస్కర్‌రెడ్డి ఆరోపించారు. భూములు కోల్పోతున్న రైతులకు 2013 జీవో ప్రకారం ఎకరాకు రూ.25 వేలు పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

గణపయ్యకు ఘనంగా పూజలు

తూప్రాన్: పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం వినాయకుడి వద్ద ఆదివారం మధ్యాహ్నం నేతి పాండురంగం సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి ఆర్యవైశ్య సంఘం వినాయక విగ్రహం వద్ద దీపారాధన కార్యక్రమం నిర్వహించారు. మహిళా సంఘం అధ్యక్షురాలు అన్నపూర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు పిండితో జ్యోతులు తయారు చేసి వెలిగించారు.


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

వెల్దుర్తిలో అన్నదానం

వెల్దుర్తి: మండల కేంద్రంలో గాంధీ రైతు సంఘం వద్ద ప్రతిష్ఠించిన గణనాథుడి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్న ప్రసాదాన్ని నైవేద్యంగా సమర్పించి, భక్తులకు అన్నదానం చేశారు. భక్తిభావం, ఆధ్యాత్మిక చింతనతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తే తమకెంతో పుణ్యం లభిస్తుందని సంఘం సభ్యులు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఇదే చోట గణనాథుడిని ప్రతిష్ఠించి, ప్రతిఏడూ అఖండ భజనలు, పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

వినాయక నిమజ్జనాలు ఆరంభం

తూప్రాన్‌రూరల్: మండలంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల నిమజ్జన ఉత్సవాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. తూప్రాన్ పట్టణంలోని గీతా స్కూల్, హైవే బైపాస్‌లోని పంచముఖ హన్‌మాన్ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఆదివారం నిమజ్జనం చేశారు. పట్టణంలో 40 విగ్రహాలు ఏర్పాటు చేయగా, మండలంలో 184 వినాయక విగ్రహాలు ప్రతిష్ఠించారు.

పెద్దాపూర్‌కు.. దారేది?

• ఫ్లైఓవర్ నిర్మించారు.. రోడ్డు మరిచారు • అసంపూర్తిగా సర్వీస్‌రోడ్డు
• చెరువును తలపిస్తున్న బాట • ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు


పెద్దాపూర్ గ్రామంలోకి వెళ్లే సర్వీసు రోడ్డు గుంతల్లో నిలిచిన నీరు

సదాశివపేట రూరల్ : సదాశివపేట మండలం పెద్దాపూర్ గ్రామ ప్రజలకు 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనులు శాపంగా మారాయి. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి చౌరస్తా నుంచి మహారాష్ట్రలోని షోలాపూర్ వరకు 65వ నంబర్ జాతీయ రహదారిని నాలుగు లైన్‌ల రోడ్డుగా తీర్చిదిద్దే పనులు చేపట్టిన పేరొందిన ఓ సంస్థ నిర్లక్ష్యం కారణంగా పెద్దాపూర్ గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. ఫలితంగా గ్రామంలోకి రాకపోకలు సాగించేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా సదరు సంస్థ పెద్దాపూర్ వద్ద ఓ భారీ ఫ్లైఓవర్‌ను నిర్మించింది. నిబంధనల మేరకు ఆ సంస్థ పెద్దాపూర్‌కు వెళ్లేందుకు కొత్తగా సర్వీస్ రోడ్డును నిర్మించాలి.

రోడ్డు నిర్మాణానికి అడ్డుగా మారిన శ్మశాన వాటిక

పెద్దాపూర్ గ్రామాన్ని ఆనుకుని జాతీయ రహదారి పక్కనే ఓ వర్గానికి చెందిన శ్మశాన వాటిక ఉంది. దాంతో ఆ వర్గానికి చెందిన కొందరు శ్మశాన వాటికను తొలగించ వద్దంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో సదరు సంస్థ సర్వీస్‌రోడ్డు నిర్మాణ పనులను నిలిపివేసింది. స్థానికులు ఇబ్బందులుపడాల్సి వస్తోంది.

చెరువును తలపిస్తున్న రోడ్డు

రెండేళ్లుగా సాగుతున్న 65వ నంబర్ జాతీయ రహదారి విస్తరణ పనుల వల్ల పెద్దాపూర్ ప్రజలు పడుతున్న కష్టాలు వర్ణణాతీతంగా మారాయి. ముఖ్యంగా గ్రామం మీదుగా నిర్మించిన ఫ్లైఓవర్ పక్కన సర్వీస్‌రోడ్డు నిర్మించకపోవడంతో నిత్యం గ్రామ ప్రజలు, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ధ్వంసమై ఉన్న పాత రోడ్డుపై ప్రయాణం సాగించలేక నరక యాతన అనుభవిస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గోతులమయమైన సర్వీస్‌రోడ్డుపై నిలిచి ఉన్న వర్షపు నీరు రోడ్డును చెరువులా మార్చేసింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి రెండేళ్లుగా అసంపూర్తిగా ఉన్న గ్రామ సర్వీస్‌రోడ్డు నిర్మాణం పనులను సకాలంలో పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని పెద్దాపూర్ గ్రామస్థులు కోరుతున్నారు.

ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాం

గ్రామంలోకి వెళ్లే సర్వీస్‌రోడ్డును సకాలంలో పూర్తి చేయాలని ఇది వరకే సంగారెడ్డి ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లాం. ఏళ్లు గడుస్తున్నా అధికారులెవరూ స్పందించడం లేదు.

- రాధేశ్యాంరావు, పెద్దాపూర్, సర్పంచ్

నానా కష్టాలు పడుతున్నాం



గ్రామం వద్ద పూర్తిగా పాడైనా సర్వీస్ రోడ్డుపై ప్రయాణం సాగించలేక నానా కష్టాలు పడుతున్నాం. ముఖ్యంగా రాత్రి వేళల్లో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. విద్యార్థులు చాలా దూరం నడవాల్సి వస్తోంది. త్వరలో సర్వీస్‌రోడ్డు పనులు ప్రారంభించకపోతే బీజేపీ తరపున ఉద్యమిస్తాం.

- సత్యనారాయణగౌడ్, బీజేపీ నాయకుడు

నేత్రదానంతో.. మరణించినా మరో జీవితంలో వెలుగు నింపొచ్చు. చూపులేని వారికి ఈ లోకాన్ని చూసే అవకాశాన్ని కల్పించొచ్చు. దీనిపై జనాల్లో ఎన్నో అపోహలున్నాయి. అందుకే ప్రతి ఒక్కరికీ అవగాహన ఎంతో అవసరం. కొన్ని స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి అందరిలోనూ స్ఫూర్తి నింపుతున్నాయి. చనిపోయిన వారి కళ్లను కుటుంబీకులు దానం చేసేందుకు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. లయన్స్‌క్లబ్ సభ్యులు ఇందుకు ఎంతో కృషి చేస్తున్నారు. ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. అందరూ నేత్రదానానికి సహకరించేలా చేస్తున్నారు. ఒక మంచి పని కోసం క్లబ్ సభ్యులు చేసే కృషి నిజంగా అభినందనీయమే.




నేత్రాలు సేకరిస్తున్న లయన్స్‌క్లబ్ వైద్యులు

• నేత్రదానంతో మరో జన్మ
• చనిపోయినా లోకాన్నిచూసే అవకాశం
• అంధుల చీకటి జీవితాల్లో వెలుగులు నింపడానికి దోహదం
• అంధత్వ నివారణలో లయన్స్‌క్లబ్ కృషి అభినందనీయం
• కొనసాగుతున్న నేత్రదాన పక్షోత్సవాలు

మరణించినా.. మరో జీవితానికి వెలుగు



చేర్యాల : సర్వేంద్రియానాం నయనం ప్రధానం. శరీరంలోని అన్ని అవయవాల్లో కన్నా కళ్లు ఎంతో ముఖ్యమైనవి. అలాగే నేడు అన్నిదానాల్లో కన్నా నేత్రదానం మిన్న. లోకంపోకడలతో పాటు జీవితాంతం మనకు ప్రపంచాన్ని చూపించే కళ్లను, మనం మరణించిన తరువాత శరీరంతో పాటే కాల్చకుండా, పూడ్చకుండా అంధులకు ప్రసాదిస్తే వారికి కంటిచూపు వస్తుంది. తద్వారా మనం మరణించినా మరొకరికి లోకాన్ని చూపించే భాగ్యం కలుగుతుంది. చీకటి జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్న దిశగా స్వచ్ఛందసంస్థలు నేత్రదానంపై విస్తృత ప్రచారం చేస్తున్నాయి. దీంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రేరణ పొందిన చాలామంది నేత్రదానంపై సముఖత వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ, సోనియాగాంధీ 1986 ఆగస్టు 25వ తేదీన మొట్టమొదటిసారిగా నేత్రదాన వాగ్ధానం చేశారు. అప్పటి నుంచి ప్రతీ సంవత్సరం దేశవ్యాప్తంగా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గత శుక్రవారం నుంచి ప్రారంభమైన పక్షోత్సవాలు సెప్టెంబర్ 5వ తేదీవరకు కొనసాగనున్నాయి.

అంధత్వ నివారణకు లయన్స్‌క్లబ్ ప్రత్యేక చొరవ

నేత్రదానంపై స్వచ్ఛంద సంఘాలు చూపిస్తున్న చొరవ అంతా ఇంతాకాదు. ఇందులో లయన్స్‌క్లబ్ సభ్యులు ముందున్నారు. అంధత్వ నివారణే ధ్యేయం అనే సంకల్పంతో చేర్యాల లయన్స్‌క్లబ్ ప్రతినిధులు అందరినీ చైతన్యపరుస్తూ ముందుకు సాగుతున్నారు. ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎక్కడైనా ఎవరైనా మరణించారన్న విషయం తెలియగానే క్లబ్ ప్రతినిధులు స్పందించి నేత్రదానంపై ఉన్న అపోహలను తొలగించి మృతుల కుటుంబాలను ఒప్పించి నేత్రాలను సేకరిస్తున్నారు. వాటిని హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని ఐ ఇన్‌స్టిట్యూట్స్‌కు నిర్ణీత కాలంలో పంపిస్తున్నారు. తద్వారా అనతికాలంలోనే చేర్యాల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 160 జతల నేత్రాలను సేకరించి ఎంతోమంది అంధుల జీవితాల్లో వెలుగులు ప్రసాదింపజేశారు సభ్యులు. ఎన్నో ఉత్తమ అవార్డులు అందుకున్నారు.

స్వచ్ఛందంగా ముందుకు

చేర్యాల లయన్స్‌క్లబ్ ప్రతినిధుల కృషితో ప్రజలు స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందుకొస్తున్నారు. గతంలో నేత్రదానంపై ప్రజలు ఎన్నో అపోహలు, అనుమానాలు వ్యక్తంజేసేవారు. ఈ నేపథ్యంలో క్లబ్ సభ్యులు అందరికీ అవగాహన కల్పించారు. దీంతో స్ఫూర్తి పొందిన జనం ఇంట్లో ఎవరు చనిపోయినా నేత్రదానం చేస్తామని చెబుతున్నారు. అంధుల జీవితాల్లో వెలుగు నింపేందుకు సహకరిస్తున్నారు.

సూచనలివే

• వ్యక్తి మరణించిన 6 గంటల్లోగా నేత్రాలు సేకరించాలి. కంటి అద్దాలు ధరించేవారు, మధుమేహ రోగులు, అధిక రక్తపోటు, కంటి శుక్లాల ఆపరేషన్ చేయించుకున్న వారి నేత్రాలను కూడా దానం చేయవచ్చు.
• ఎయిడ్స్, కామెర్లు, కుక్కకాటు, సిఫిలిస్, రక్త క్యాన్సర్, కుష్ఠు, నీటిలో మునిగడం, ఒల్లు కాలడం వల్ల మరణించిన వారి కళ్లు కార్నియాగ్రాఫ్టింగ్‌కు పనికి రావు. కానీ పరిశోధనలకు వినియోగిస్తారు.
• ఇళ్లలో, బంధువుల ఇళ్లలో గానీ మరణిస్తే ముందుగా నేత్రదాన కేంద్రానికి, అందుబాటులో ఉన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల కు సమాచారం అందించాలి. గదిలో ఫ్యాన్ ఆఫ్ చేసి మృతుడి కళ్లు మూసివుంచి కంటిరెప్పలపై తడిగుడ్డను గానీ, గుడ్డపై ఐస్ ముక్కలుగానీ ఉంచాలి.
• మృతుడి తలకింద తలగడను ఉంచాలి. నిపుణులు మృతుని వద్దకే వచ్చి 15-20నిమిషాలలో ప్రక్రియను పూర్తి చేస్తారు.

నిరంతర ప్రక్రియగా కొనసాగాలని ఆశిస్తున్నాం



నేత్రదానంపై చేర్యాల ప్రాంత ప్రజల్లో అవగాహన కల్పిస్తూ 160 జతల నేత్రాలను సేకరించాం. ఎన్నో వైద్యశిబిరాలు నిర్వహించాం. అపోహలు వీడిన ప్రజలు స్వచ్ఛంధంగా నేత్రదానానికి ముందుకు వస్తుండటం హర్షణీయం. కానీ ఈ ప్రక్రియ నిరంతరంగా కొనసాగాలని ఆశిస్తున్నాం. ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలి.

- డాక్టర్ వీరబత్తిని సత్యనారాయణ, కంటి వైద్య నిపుణుడు, చేర్యాల

సమాచారం అందగానే సేకరణ



ఎవరైనా మరణించారని తెలియగానే క్లబ్ సభ్యులం సంఘన స్థలాకిఇ చేరుకుని నేత్రాలు సేకరిస్తున్నాం. గ్రామీణ ప్రాంతంలోని ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అంధత్వ నివారణకు పాటుపడుతున్నాం. నేత్రదానం చేసేందుకు స్వచ్ఛంధంగా ముందుకురావాలి.

- పుర్మ వెంకట్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చేర్యాల

వాహనదారులూ.. ఇలా చేస్తే మంచిది



• పది సూత్రాలు పాటిస్తే చాలు.. పలు ప్రయోజనాలు
• డ్రైవింగ్‌లో జాగ్రత్తలు వహిస్తే ప్రమాదాలనూ నివారించొచ్చు

కంది : వాహనదారుల ప్రయోజనార్థం పది సూత్రాలు ఉన్నాయి. వాటిని పాటిస్తే అనేక సమస్యలను అధిగమించవచ్చు. డ్రైవింగ్‌లో చిన్న చిన్న మార్పుల ద్వారా చాలా ప్రయోజనాలు చేకూరుతాయి. నియమ నిబంధనలతో వాహనాలను నడిపితే ఇంధన పొదుపు రక్షణ ఉంటుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. దీంతో పర్యావరణానికి కూడా మేలు చేసిన వాళ్లమవుతాం. కాలుష్యం పెరిగితే వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాముున్నందన సాధ్యమైనంత మేరకు క్నొన సూచనలు పాటిస్తే కాలుష్యాన్ని తరిమికొట్టవచ్చు. రవాణా శాఖాధికారులు చెబుతున్న ఆ పది సూత్రాలు ఏమిటో మీరూ చదివి వాటిని పాటించండి.

• వాహనం నడిపే సమయంలో అకస్మాత్తుగా బ్రేక్ వేయడం, అదే ఊపులో స్టార్ట్ చేయడం మానుకోవాలి.
• ముందు వెళ్తున్న వాహనాలకు మీ వాహనానికి సాధ్యమైనంత దూరం పాటించాలి. వేగం నిలకడగా ఉండేలాగా చూసుకోవాలి.
• గేర్లను 2000 నుంచి 2500 ఆర్‌పీఎంలోనే మార్చాలి. ఇంజన్ స్పీడును సాధ్యమైనంత తక్కువగా ఉండేలా చూడాలి.
• టైర్లలో గాలి సరిగ్గా ఉండేలా చూసుకోవాలి. తక్కువ గాలి ఉన్న టైర్లతో వాహనాన్ని నడిపితే ఇంధన వినియోగం పెరుగుతుంది. తక్కువ గాలి కలిగిన టైర్లకు రోడ్‌పై గ్రిప్ తక్కువగా ఉండి వాహనం ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంటుంది.
• వాహనం స్పీడుగా వెళ్లినప్పుడు విండోస్ క్లోజ్ చేయాలి. తెరిచి ఉంచితే ఇంధనం ఎక్కువగా ఖర్చు అవుతుంది.
• వాహనం ఇంజన్‌కు ఎయిర్ కండీషన్ ఉండేలా చూసుకోవాలి. చాలా పట్టణాలు, నగరాల్లో భారీ ట్రాఫిక్ ఉన్నందున ఇంజన్ ఎక్కువ వేడి కాకుండా చూసుకోవాలి.
• రైల్వే క్రాసింగ్, ట్రాఫిక్ జాం, సిగ్నల్స్‌ల వద్ద ఇంజన్ ఆపు చేసి ఉంచాలి.
• వాహనాలకు అదనపు హంగుల పేరిట రూఫ్ ర్యాక్స్, లగేజీ క్యారియర్స్ వంటి వాటిని జోడిస్తే రోడ్లు, వైర్లు, ఇంధనం, వాహనం ఇంజన్‌తోపాటు ప్రయాణించే వారికి నష్టం కలుగుతుంది.
• ఎలక్ట్రానిక్ వస్తువులను సాధ్యమైనంత తక్కువగా ఉపయోగించాలి. దీనివల్ల బ్యాటరీతో పాటు ఇంధనం ఆదా అవుతుంది.
• వాహనంలో పరిమితికి మించి బరువు వేయరాదు. వేస్తే డీజిల్/పెట్రోల్ ఎక్కువ ఖర్చు అవడమే కాకుండా పొగ ఎక్కువగా వచ్చి కాలుష్యాన్ని వెదజల్లుతుంది.

అక్రమార్కులకు అడ్డుకట్ట

• అటవీ రక్షణకు కందకాలు తవ్వకం పూర్తి
• గుంతలతో పాటు మట్టిగడ్డపై ప్రత్యేకంగా మొక్కల పెంపకం
• నర్సాపూర్ అటవీ రేంజ్ పరిధిలో 27 కి.మీలకు 25 కి.మీ పూర్తయిన పనులు
• అటవీసంపద కొల్లగొట్టే వారికి చెక్‌పెట్టే యత్నం

నర్సాపూర్: అటవీ ప్రాంత రక్షణకు అటవీ శాఖ చేపట్టిన ప్రత్యేక చర్యల వల్ల మంచి ఫలితాలు ఇస్తాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటి వరకు అటవీ ప్రాంత రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అన్యాక్రాంతం చేయడంతో పాటు అటవీ ప్రాంతంలో విలువైన కలప, రాళ్లు, ఇసుక, ఇతర ప్రకృతి సంపదను అక్రమార్కులు కొల్లగొడుతూ వచ్చారు. దీంతో గతంలో నర్సాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న పచ్చదనం రోజురోజుకు తగ్గుతూ వచ్చింది. నర్సాపూర్ ప్రస్తుత రేంజ్ పరిధిలో రెండు వేల హెక్టార్ల మేర అటవీ ప్రాంతం కల్గి ఉంది. దీని పరిధిలో ప్రధాన రోడ్లకు పక్కన కందకాలు తవ్వడానికి అటవీ శాఖ నిర్ణయించింది. నర్సాపూర్ రేంజ్ పరిధిలో 27కిలో మీటర్ల మేర కందకాలు తవ్వాల్సి ఉండగా, ఇప్పటికే 25 కిలో మీటర్లు పూర్తి చేయగా, ఇంకా రెండు కిలో మీటర్ల మేర తీయాల్సి ఉంది. కందకాలు తవ్వడం వల్ల ప్రధాన రోడ్డు సమీపంలో అటవీ ప్రాంతాన్ని ఆనుకుని పెద్ద లోతైన కాలువ తీయడంతో పాటు కాలువలోని మట్టిని రోడ్డు వైపు ఎత్తుగా పోస్తున్నారు. దీనివల్ల అటవీప్రాంతంలోకి ఏ చిన్న వాహనం కూడా వెళ్లడానికి వీలులేకుండా ఉంటుంది. పైగా ఆ మట్టిగడ్డపై ప్రస్తుతం హరితహారంలో భాగంగా ప్రత్యేకంగా మొక్కలు కూడా పెరుగుతున్నాయి. ఈ మొక్కలు కూడా ముళ్లతో కూడినవి ఉండటం విశేషం. ఎవరైనా అటవీప్రాంతంలోకి వెళ్లడానికి ఏ మాత్రం వీలు లేకుండా ఈ కందకాలు దోహదపడనున్నాయి. పైగా లోతైనా కందకం తీయడం వల్ల వర్షాకాలం వర్షం నీరు అందులో నిల్వ ఉండి అటవీ ప్రాంతంలోని చెట్లకు ఎంతో దోహదపడే అవకాశముంది. ఇన్నాళ్లు అటవీప్రాంతం నుంచి అక్రమంగా కలపతో పాటు ఇసుక, ఇతర ప్రకృతి సంపదను కొల్లగొట్టిన అక్రమార్కులకు ఇక చెక్ పెట్టినట్లైందని చెప్పవచ్చు. రేంజ్ పరిధిలో తీసిన కందకం పక్కకు ఉన్న మట్టి గడ్డపై కానుగ, గచ్చకాయ, బాంబో, అల్లనేరెడు తదితర మొక్కలను ఇప్పటికే నాటారు. అవి పెద్దగా అయితే ఆ మట్టిగడ్డను దాటి అటవీ ప్రాంతంలోకి వెళ్లడాకిఇ ఏ మాత్రం అనువుగా ఉండే అవకాశం ఉండదని చెప్పవచ్చు. ఏదిఏమైనా ఇన్నాళ్లకు అటవీ సంపద రక్షణకు అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టడం అభినందనీయమని చెప్పవచ్చు. అయితే నాటిని మొక్కలతో పాటు తీసిన కందకాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటిని కాపాడాల్సిన బాధ్యత స్థానిక అటవీశాఖ అధికారులపై ఉంది. లేకుంటే అక్రమార్కులు కందకాలు తొలగించడానికి కూడా ప్రయత్నాలు చేసే అవకాశముంది.

అటవీ సంపద రక్షణకు ప్రత్యేక చర్యలు



నర్సాపూర్ రేంజ్ పరిధిలో అటవీసంపద రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాం. అందులో భాగంగా రేంజ్ పరిధిలో కందకాల తవ్వకం చివరి దశకు వచ్చింది. కందకాలపై ప్రత్యేకంగా హరితహారంలో భాగంగా ప్రత్యేకమైన మొక్కలు కూడా ఏర్పాటు చేసి అటవీ ప్రాంతంలోకి ప్రకృతి సంపద కొల్లగొట్టడానికి వెళ్లే వీలు లేకుండా చేస్తున్నాం. ప్రజలు అటవీసంపద రక్షణకు సహకరించాలి.

- రాఘువేంద్రరావు, ఎఫ్ఆర్‌వో


నర్సాపూర్-హైదరాబాద్ ప్రధాన రోడ్డు పక్కన తీసిన కందకం

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!





'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.

- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?
మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.
లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?



పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : వదిన
జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. భాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి



సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్ మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియా ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL మల్టీప్లెక్స్ ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
తాళ్ళూరి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక మల్టీప్లెక్స్ ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
MULTIPLEX విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

సంధ్య 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
విజేత 70 ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
హైటెక్ ఎ/సి - మాదాపూర్

జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్
SVC సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్
నాగేంద్ర ఇంద్ర కాంప్లెక్స్ - కర్మన్‌ఘాట్
సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరామా ఎ/సి - బహదూర్‌పుర
ముకుంద్ 70 ఎ/సి - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్
సంతోష్ ఎ/సి - ఇబ్రహీంపట్నం

కళ్యాణి మూవీమ్యాక్స్ - బోయిన్‌పల్లి
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
శివరంజని ఎ/సి - ఇస్నాపూర్
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్
సాయిపూజ ఎ/సి - సూరారం
శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
రంగ భుజంగ కాంప్లెక్స్ - జీడిమెట్ల

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS LLP.,

"ఆనందోబ్రహ్మ" హిట్ తరువాత వస్తున్న మరో "హర్రర్ కామెడీ థ్రిల్లర్"

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ మల్టీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
విజయలక్ష్మి మల్టీప్లెక్స్ ఎ/సి - ఎల్.బి.నగర్
మీరజ్ శాలిని శివాని ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
ఫోరం మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - కూకట్‌పల్లి
సెంట్రల్ మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - పంజాగుట్ట
ఇన్ ఆర్బిట్‌మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - మాదాపూర్
బిగ్‌సినిమాస్ మల్టీప్లెక్స్ ఎ/సి - అమీర్‌పేట్
జి.వి.కె. మాల్ మల్టీప్లెక్స్ ఎ/సి - బంజారాహిల్స్

మరియు మీ అభిమాన థియేటర్లలో CONTACT: 9154578901

సెప్టెంబర్ 2న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ - కాచిగూడ
బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్
లియోనియో - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్
మరియు మీ అభిమాన థియేటర్లలో

ప్రేమికుడే సైనికుడయితే జయ జానకి నాయకుడవుతాడు

విజయవంతమైన 3వ వారం



సంధ్య 35 -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 2.15PM
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PVR FORUM MALL - 2.00PM
INOX ఎ/సి - 1.35, 4.25,10.15PM
ASIAN GPR MULTIPLEX - 4.40PM
ASIAN - 1.40,7.30
ASIAN RADHIKA - 7.40PM
ASIAN CINE SQUARE - 10.40, 1.40,7.25PM
Cine Planet - 1.20
BVK MULTIPLEX - 10.15PM
GEETHA ASIAN ఎ/సి - 1.40, 4.30,7.40PM
T 11.15,6.15
ASIAN - 10.40, 4.30,10.25PM
SVC - 4.30,10.25
S2 - 12.10, 3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట 2.30,6.30,9.30
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
ఇంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
విష్ణు - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
లక్ష్మి - శంషాబాద్ 11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
S2 సినిమా - వరంగల్
అశోక - హన్మకొండ
ముకుంద్ - మహబూబాబాద్
SVC కృష్ణ K.M - జనగాం
అరవింద్ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
అశ్విని కళామందిర్ - తొర్రూర్

ఖమ్మం
శ్రీ తిరుమల - ఖమ్మం
పూర్ణ ఎ/సి - కొత్తగూడెం
గోపాలకృష్ణ - భద్రచలం
శ్రీనివాస ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
లలిత ఎ/సి - ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వరావుపేట

కరీంనగర్
శివ ఎ/సి - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
నటరాజ్ - జగిత్యాల
నటరాజ్ - సిరిసిల్లా
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ - జమ్మికుంట

శ్రీరాజరాజేశ్వరి - వేములవాడ

నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
దర్శన్ ఎ/సి - కామారెడ్డి
వెంకటేశ్వర - బాన్సువాడ
రాజారమేష్ - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
పరమేశ్వరా - షాద్‌నగర్
శ్రీరామా ఎ/సి - వనపర్తి
శ్రీనివాస ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
భవాని ఎ/సి - కొత్తకోట
నేషనల్ ఎ/సి - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లపూర్
శివసాయి ఎ/సి - ఐజా

నల్గొండ
నటరాజ్ ఎ/సి- నల్గొండ
రాఘువ - మిర్యాలగూడ
శకుంతల ఎ/సి - కోదాడ
ఓంకార్ - భువనగిరి
వెంకటేశ్వర - నరికేల్

వెంకటేశ్వర - దేవరకొండ

ఆదిలాబాద్
నటరాజ్ డీలక్స్ - ఆదిలాబాద్
వెంకటేశ్వర - మంచిర్యాల
వెంకటేశ్వర - నిర్మల్
వెంకటేశ్వర - కాగజ్‌నగర్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
నటరాజ్ - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట
అనురాగ్ - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్

రంగారెడ్డి
చంద్ర ఎ/సి - తాండూర్
శారద ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ల
సినీమ్యాక్స్ - వికారాబాద్

రాయచూర్
చంద్రహాస్ - గంగావతి

విజయవంతమైన 3వ వారం



శాంతి 70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

CINEPRIDE - మూసాపేట్ 2.40,9.00
ASIAN GPR MULTIPLEX - కూకట్‌పల్లి 1.40,10.25
ASIAN అత్తాపూర్ 1.15,10.20
ASIAN RADHIKA రాధికా - కాప్రా 1.40PM
ASIAN CINE SQUARE - ఉప్పల్ 10.50,4.40,7.25
PRASADS మల్టీప్లెక్స్ - 2.40,7.15
PVR మాదాపూర్ - 10.40PM
PVR పంజాగుట్ట - 4.00PM
PVR కూకట్‌పల్లి - 10.00,7.30PM
INOX బంజారాహిల్స్ - 7.05PM
INOX కాచిగూడ - 2.05PM
AMEERPET అమీర్‌పేట్ - 1.40PM
Cinépolis కూకట్‌పల్లి - 7.40PM
Cinépolis మల్కాజ్‌గిరి - 4.30PM
Cinépolis అత్తాపూర్ - 4.30PM
TIVOLI - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 1.10,7.25PM
దిల్‌సుఖ్‌నగర్ ఎ/సి - 5.00PM
T ఇసిఐఎల్ రోడ్స్ 2.15,9.15
BVK MULTIPLEX ఎల్.బినగర్ - 4.15PM
ASIAN హన్మకొండ 7.40, 10.40
GEETHA ASIAN - నిజామాబాద్ 4.35PM
- వరంగల్ 12.10,3.35,6.45PM
SVC ప్రతిమ - కరీంనగర్ 10.40PM

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00



PRASADS ఎ/సి - 1.15,4.15,10.45	**దేవి** 70 ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.15,5.45,9.15 Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System
PVR ఎ/సి - 1.35,7.20,10.20	SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట్ 6.00,9.00
PVR బంజారాహిల్స్ 1.50,7.45,11.00	**శివపార్వతి** - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
PVR - పంజాగుట్ట 1.45,4.30,10.20	**వెంకటాద్రి** - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
PVR 10.30,2.20,4.30,7.35,10.45	**లక్ష్మీకళా** ఎ/సి - మూసాపేట్ 11.15,6.15,9.15
INOX ఎ/సి - 2.00,4.35,10.15	**గంగ** - గడ్డిఅన్నారం 2.15,9.15 | **షెహన్ షా** - హెచ్ఎంటి చింతల్ 9.30
INOX ఎ/సి - కాచిగూడ 1.55,8.10	**టివోలి** మల్టీప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్ 1.45,7.45,10.15
BIG Cinemas అమీర్‌పేట్ - 1.40,7.40	**సినీటౌన్** మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 9.30PM
BIG Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 7.40	**గోకుల్** 70 ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
Cinépolis కూకట్‌పల్లి 11.30,5.00,10.20	**మంజు** 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
Cinépolis ఎ/సి - 10.35,4.50,11.00	**SVR శివశక్తి** 70 ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
Cinépolis ఎ/సి - 1.30,10.20	**సెలక్ట్** ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
Cine Planet కొంపల్లి 10.50,7.00,10.20	**స్వప్న** 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 2.15,9.00
దిల్‌సుఖ్‌నగర్ - 2.00,8.00	**వెంకటేశ్వర** 70 ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్స్ 11.15,6.15	**కృష్ణ** సినిమా ఎ/సి - నాగారం 11.00,2.00,6.00,9.00
ASIAN ఉప్పల్ 1.20,4.40,10.20	
ASIAN - కూకట్‌పల్లి 4.50,7.50	
ASIAN - అత్తాపూర్ 1.30,10.20	
ASIAN RADHIKA రాధిక - కాప్రా 4.45,10.30	
MULTIPLEX BVK ఎల్.బి.నగర్ - 11.00,4.30	
ASIAN శ్రీదేవి - హన్మకొండ	
GEETHA ASIAN ఎ/సి - నిజామాబాద్	
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్	
ఎస్2 సినిమాస్ ఎ/సి - వరంగల్	

జెమిని కాంప్లెక్స్- వరంగల్	**కృష్ణప్రియ** ఎ/సి - కోదాడ	**రంగా** 70 ఎ/సి - వనపర్తి	**మురళి** డీలక్స్ - జమ్మికుంట
సుందర్ మ్యాక్స్ - ఖమ్మం	**సీతారామా** - మణుగూరు	**భవాని** 70 ఎ/సి - పరిగి	**దేవి** 70 ఎ/సి - జడ్చర్ల
సాయికృష్ణ - కరీంనగర్	**విశ్వరూప** ఎ/సి - కొత్తగూడెం	**కేజీఆర్** ఎ/సి భువనగిరి	**మహేశ్వరి** - నారాయణ్‌పేట్
శ్రీనివాస - మహబూబ్‌నగర్	**అలంకార్** - సూర్యాపేట	**విమల్** ఎ/సి - సిరిసిల్ల	**కళాంజలి** ఎ/సి - ఇల్లందు
శ్రీదేవి ఎ/సి - నిజామాబాద్	**వెంకటేశ్వర** - నల్గొండ		



అంజలి - సికింద్రాబాద్

PVR - కూకట్‌పల్లి | Cinépolis - కూకట్‌పల్లి

BIG Cinemas - అమీర్‌పేట్ | Cine Planet - కొంపల్లి

అలంకార్ 70 ఎంఎం ఎ/సి - సూర్యాపేట

లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంకరంపేట్

తిరుమల 70 ఎంఎం ఎ/సి - గజ్వేల్

శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఆమనగల్

విశ్వరూప 70 ఎంఎం ఎ/సి - కొత్తగూడెం

ASIAN **శ్రీదేవి** మల్టీప్లెక్స్ ఎ/సి - హన్మకొండ

GEETHA ASIAN **గీతా** మల్టీప్లెక్స్ ఎ/సి - నిజామాబాద్

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - మరిపెడ

వెంకటేశ్వర 70 ఎంఎం ఎ/సి - తిరుమలగిరి

SUPER HIT... నేడే చూడండి



సంధ్య 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - 1.00,4.00 తమిళ్: 1.45,7.45	ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 9.15PM
PVR మాదాపూర్ 10.30,1.20,7.10,10.50	ASIAN ఎ/సి - ఉప్పల్ 10.40,4.35,10.40
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.30,7.35	లక్ష్మీకళా - మూసాపేట్ 11.15,6.15
PVR ఎ/సి - పంజాగుట్ట 10.25,7.00,10.50	ASIAN - కూకట్‌పల్లి 10.40AM, 10.30PM
PVR 10.20,4.40,7.50,11.00 తమిళ్: 2.20PM	ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.40AM, 4.40PM
INOX బంజారాహిల్స్ 11.15,4.35,7.20,10.20	ASIAN రాధికా ఎ/సి - కాప్రా 10.40,4.40
INOX కాచిగూడ - 12.35,5.10,10.00PM	ASIAN గంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15AM
BIG Cinemas ఎ/సి - అమీర్‌పేట్ 10.10,4.20,10.40	Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.30,6.30
BIG Cinemas ఎ/సి - శామీర్‌పేట్ 10.50,1.30,7.55	ASIAN షెహన్ షా - చింతల్ 11.30,2.45
Cinépolis 11.00AM, 11.00PM, తమిళ్: 4.35PM	ASIAN - హన్మకొండ 10.30,4.40,7.05
Cinépolis 11.00AM, 10.10PM, తమిళ్: 1.30,7.05PM	GEETHA ASIAN - నిజామాబాద్ 10.40, 4.40PM
Cinépolis 11.10, 8.00 తమిళ్: 4.50,10.30	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 11.00,4.45	ఎస్2 సినిమాస్ - వరంగల్ 12.45,3.30,9.30
Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.20PM	
దిల్‌సుఖ్‌నగర్ 10.30,4.35,10.30	

MULTIPLEX BVK **విజయలక్ష్మి** - ఎల్.బి.నగర్ 11.00,7.30

SVC **మహాలక్ష్మి** 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.15

సప్న 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ 11.15,2.15,6.00,9.00

గెలాక్సి 70 ఎ/సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00

శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00

స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,6.00

కళ్యాణి 70 ఎ/సి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

శారదా 70 ఎంఎం ఎ/సి - కాప్రా 11.00,2.00

మెట్రో 70 ఎంఎం ఎ/సి - బహదూర్‌పుర 11.00,2.00

కిషోర్ ఎ/సి - సూర్యాపేట్	**రఘు** పిక్చర్ ప్యాలెస్ - చర్ల	**పద్మనాభ** - రాయచూర్
కిన్నెరసాని - ఖమ్మం	**వెంకటేశ్వర** - తొర్రూర్	**శివే** 70 ఎ/సి - గంగావతి
సాయికృష్ణ ఎ/సి - కోదాడ	**సినీమ్యాక్స్** - జహీరాబాద్	**కూడలిసంఘమేశ్వర** - సింధనూర్
శాంతి ఎ/సి - కామారెడ్డి	**శ్రీనివాస** ఎ/సి - తాండూర్	**అపర్ణ** 70 ఎ/సి - మాన్వి
రాఘవేంద్ర ఎ/సి - జడ్చర్ల	**అశోకా** - నిజామాబాద్	**శ్రీలక్ష్మి** 70 ఎ/సి - డోర్నకల్
శాంతి ఎ/సి - మరిపెడ	**రామకృష్ణ** - నాగర్‌కర్నూల్	**సువర్ణ** - నారాయణ్‌ఖేడ్
సాయికృష్ణ ఎ/సి - పరిగి	**రాజశ్రీ** ఎ/సి - రాయకల్	**లక్ష్మి** - మహబూబాబాద్
వెంకటేశ్వర - తిరుమలగిరి		



లక్ష్మణ్ ఎ/సి - వరంగల్	జయశ్రీ - నర్సంపేట్	వెంకటేశ్వర- జోగిపేట్
నర్తకి ఎ/సి - ఖమ్మం	సుజన ఎ/సి - చిట్యాల	సాయిరాం - రామయంపేట్
కళాంజలి - ఇల్లందు	శ్రీనివాస - పెద్దపల్లి	శ్రీనివాస - హుజూర్‌నగర్
మమత - కరీంనగర్	అంజిరెడ్డి - చౌటుప్పల్	వెంకట్రామ - నేరేడుచర్ల
బాలాజీ - మహబూబ్‌నగర్	లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి	శ్రీనివాస - కడ్తాల్
వెంకటేశ్వర - కోదాడ	లక్ష్మి ఎ/సి - కోరుట్ల	కమల ఎ/సి - భైంసా
SVC దేవి - జనగాం	అచ్చిరెడ్డి - హాలియా	బాలాజీ ఎ/సి - చేర్యాల



సుదర్శన 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15	TIVOLI 11.00,10.00PM	ASIAN - అత్తాపూర్ 1.30PM
PVR - మాదాపూర్ 1.00,7.25	Cine Planet - కొంపల్లి 1.50,7.40PM	ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
PVR - బంజారాహిల్స్ 4.00PM	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM	ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM	ASIAN - ఉప్పల్ 1.45,7.45	MULTIPLEX - ఎల్‌బినగర్ 2.00,7.30
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30	ఇసిఐఎల్ - 2.15,9.15	Cinetown - మియాపూర్ 2.30PM
ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM	INOX - బంజారహిల్స్ 2.25,7.25	ASIAN - హన్మకొండ - 4.50PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM	INOX ఎంపి - కాచిగూడ 4.20PM	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM	ASIAN - కూకట్‌పల్లి 7.30PM	ఎస్2 సినిమాస్ - 2.05,7.35
Cinépolis - అత్తాపూర్ 7.35PM		


లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.30,2.30,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ 70 ఎ/సి - కరీంనగర్ | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్	కరీంనగర్	మహబూబ్‌నగర్	
రామ్ ఎ/సి - వరంగల్	తిరందాజ్ - కరీంనగర్	తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్	రంగ ఎ/సి - కోదాడ
అమృత - హన్మకొండ	న్యూఅశోక - గోదావరిఖని	శ్రీనివాస ఎ/సి - వనపర్తి	**ఆదిలాబాద్**
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్	బాలాజీ ఎ/సి - జగిత్యాల	వెంకటేశ్వర - గద్వాల్	మహేశ్వరి - ఆదిలాబాద్
ఖమ్మం	**నిజామాబాద్**	బాబా - నారాయణ్‌పేట్	శ్రీనివాస - మంచిర్యాల
వినోద ఎ/సి - ఖమ్మం	విజయ ఎ/సి - నిజామాబాద్	శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల	నారాయణ ఎ/సి - నిర్మల్
దుర్గా ఎ/సి - కొత్తగూడెం	ప్రియా ఎ/సి - కామారెడ్డి	పరమేశ్వరి - కొత్తకోట	**మెదక్**
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం	మహేశ్వరి - బాన్సువాడ	**నల్గొండ**	సీతారామ ఎ/సి- సిద్దిపేట
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి	వెంకటేశ్వర - ఆర్మూర్	తిరుమల ఎ/సి- నల్గొండ	రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
సీతారామా - మణుగూరు	వెంకటేశ్వర - బోధన్	శ్రీనివాస - మిర్యాలగూడ	మోహన్ -జహీరాబాద్
		తిరుమల - సూర్యాపేట్	**రంగారెడ్డి**
		వసుంధర - భువనగిరి	లక్ష్మి ఎ/సి - తాండూర్
			భవాని ఎ/సి - పరిగి

RAGHUVARAN IS BACK

నేడే చూడండి




సప్తగిరి 70 ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

రాఘవేంద్ర 35 ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.15
కుమార్ - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.00
సంతోష్ - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30
విజేత - బోరబండ 11.00,2.00,6.00,9.00
SVC మహాలక్ష్మి - కొత్తపేట్ 11.00,2.00,6.00,9.00
శారద 70 ఎంఎం ఎ/సి - కాప్రా 6.00,9.00
SV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ ఎ/సి - ఖైరతాబాద్ 6.00PM
సెన్సేషన్ ఇస్నోమ్నియ ఎ/సి - ఖైరతాబాద్ 2.15 PM
నర్తకి 70 ఎ/సి - అల్వాల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక 6.00,9.00

CINEPRIDE మూసాపేట్ 11.00,2.30,9.30	Cinemax SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్ 11.00,7.20
ASIAN ఉప్పల్ 10.30,7.30,10.30	Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 12.00,5.00
ASIAN కూకట్‌పల్లి 10.00,7.40PM	Cinépolis - మల్కాజ్‌గిరి 11.00,5.05PM
ASIAN ఎ/సి - అత్తాపూర్ 10.30,7.40	Cinépolis అత్తాపూర్ 11.00,5.05PM
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 7.35PM	TIVOLI ఎ/సి - సికింద్రాబాద్ 2.00PM
ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 6.00PM	Cine Planet కొంపల్లి 10.30,7.30,10.40
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 2.30 PM	ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.30,7.35 PM
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్ 12.30,8.15	ASR Swapna కాటేదాన్11.00,2.00,6.00,9.00
PVR ఎ/సి - మాదాపూర్ 11.00,7.45	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 2.15 PM
PVR ఎ/సి - బంజారాహిల్స్ 1.00,11.00	Cinetown ఎ/సి - మియాపూర్ 2.30,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 12.00,7.45PM	MULTIPLEX ఎ/సి - ఎల్.బి.నగర్ 1.30,10.30
PVR కూకట్‌పల్లి 10.45,3.50,10.40	ASIAN హన్మకొండ 10.25,7.40PM
INOX బంజారాహిల్స్ 11.00,7.40PM	GEETHA ASIAN నిజామాబాద్ 1030,7.35,10.40
INOX ఎ/సి - కాచిగూడ 11.20,7.15PM	SVC ప్రతీమ ఎ/సి - కరీంనగర్
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్11.00,7.30	ఎస్2 సినిమాస్ - వరంగల్

తిరుమల - కరీంనగర్	సాగర్ డీలక్స్ - మెదక్	సాయిరాం - పోచంపల్లి
ప్రతిమ - కరీంనగర్	సంతోష్ - రామాయంపేట	వెంకటలక్ష్మి ఎ/సి - చర్ల
దుర్గ ఎ/సి - జగిత్యాల	అశోక ఎ/సి - కల్వకుర్తి	వెంకటేశ్వర - తిరుమలగిరి
శ్రీనివాస - గోదావరిఖని	అలంకార్ - సూర్యాపేట్	వెంకటేశ్వర - మర్రిపెడ
ఆదిత్య ఎ/సి - ఖమ్మం	వెంకట్రామ - వరంగల్	GLOBAL CINEMAS
పరమేశ్వరి - కొత్తగూడెం	సాంబవి ఎ/సి - కాజీపేట్	
వేణుగోపాల్ - పాల్వంచ	సంతోష్ - రామాయంపేట్	

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్	Cinetown సినీటౌన్ - మియాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN SHAH SHAHENSHAH షా షహెన్‌షా - చింతల్
Cinemax AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinemax SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	

మరియు మీ అభిమాన థియేటర్లలో | **INDRA FILMS RELEASE**

కన్నడ కంఠీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



అంజలి 70 ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్

PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్	Cinépolis CCPL - మల్కాజ్‌గిరి	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
PVR ఎ/సి - మాదాపూర్	Cinépolis ఎ/సి - అత్తాపూర్	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఎ/సి - బంజారాహిల్స్	TIVOLI - సికింద్రాబాద్	Cinetown సినీటౌన్ - మియాపూర్
PVR ఎ/సి - పంజాగుట్ట	Cine Planet ఎ/సి - కొంపల్లి	MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఎ/సి - కూకట్‌పల్లి	మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్	ASIAN SHAH షా షహెన్‌షా - చింతల్
INOX - బంజారాహిల్స్	ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
INOX ఎ/సి - కాచిగూడ	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
Cinemax AMEERPET ఎ/సి - అమీర్‌పేట్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్	SVC ప్రతీమ - కరీంనగర్
Cinemax SHAMEERPET ఎ/సి - శామీర్‌పేట్	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి	ఎస్2 ఎ/సి - వరంగల్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో | శ్రీ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279


పాపన్నపేటలోని నార్సింగిలో మూడడుగుల మట్టి గణపతి


మెదక్‌లోని సాయినగర్ కాలనీలో పూజలందుకుంటున్న లంబోదరుడు


తూప్రాన్‌లో ఓ వినాయక విగ్రహం వద్ద మహిళల దీపారాధన

కొలువైన గణనాథులు



లంబోదరుడి నిజమైన ఆకారమే గజముఖం. అలాంటి గణనాథుడిని భక్తులు వివిధ రూపాల్లో ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఒక్కో గణేష్ మండలి వారు ఆయా ఆకృతుల్లో వినాయకుడిని ప్రతిష్ఠించి ప్రత్యేకత చాటుకున్నారు. కొలువుదీరిన గణనాథులకు నవరాత్రుల్లో మూడో రోజైన ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.


హవేళీఘణపూర్‌లోని హనుమాన్ ఆలయంలో ప్రతిష్ఠించిన గణనాథుడు


చిన్నఘణాపూర్‌లో గణనాథుడి వద్ద పూజలు


నర్సాపూర్‌లో త్రినేత్ర యూత్ ఆధ్వర్యంలో..


మున్సిపల్ కాంప్లెక్స్‌లో కొలువుదీరిన గణనాథుడు


నార్సింగిలో వినాయకుని వద్ద పూజలు చేస్తున్న యువకులు

పోచారం.. పోయొద్దాం


డ్యాంను తిలకిస్తున్న పర్యాటకులు

ఆదివారం సెలవు దినం కావడంతో భారీగా వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు పోచారం ప్రాజెక్టుకు తరలివచ్చారు. మండల పరిధిలోని పోచమ్మరాల్ గ్రామ సమీపంలో ఉన్న ప్రాజెక్టులోకి నీరు సమృద్ధిగా రావడంతో పర్యాటకులు కుటుంబ సభ్యులతో ప్రకృతి అందాలను తిలకించి సరదాగా గడిపారు. సరిహద్దు జిల్లా అయిన కామారెడ్డి జిల్లాలోని ఎల్లారెడ్డి, గోపాల్‌పేట, మెదక్ జిల్లాలోని మెదక్ పట్టణ వాసులు, హవేళీఘణపూర్ మండలాల ప్రజలు తరలివచ్చారు. అక్కడి నుంచి పోచారం పార్కులోని వన్యప్రాణులను చూస్తూ జాలీగా గడిపారు.

- హవేళీఘణపూర్